జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 100 | హైదరాబాద్, జూన్ 24 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# దశాబ్ది సవాల్..

## అధికారమే లక్ష్యంగా వ్యూహాలు...

## కెసిఆర్ ఎదురులేని ఎత్తుగడలు..



హైదరాబాద్, : తెలంగాణ ఎన్నికల యుద్ధానికి సన్నద్ధమైన ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. దిమ్మతిరిగే వ్యూహాలతో ప్రత్యర్థి పార్టీల నేతలకు షాకిస్తున్నారు. ప్రధానంగా ఇటు అధికార బీఆర్ఎస్ అటు కాంగ్రెస్ సై అంటే సై అంటున్నాయి. వలసలతో కాంగ్రెస్ ఒక్కసారిగా పుంజుకోగా, అధికారమే లక్ష్యంగా ఎత్తుగడలు వేస్తోంది. హ్యాట్రిక్ ఖాయమన్న ధీమాలో ఉన్న బీఆర్ఎస్ వరుస కార్యక్రమాలతో.. వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. గత 20రోజులుగా నేతలను, క్యాడర్‌ను పూర్తిస్థాయిలో కార్యాచరణలో నిమగ్నం చేసిన సీఎం కేసీఆర్ జులై, ఆగస్టులోనూ ఇదే తరహా కార్యక్రమాలతో నేతలను ప్రజల్లోనే ఉంచనున్నారు. మరోవైపు కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీ అసంతృప్త నేతలను ఆకర్షించే పనిలో పడింది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతోపాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలను ఆకర్షించడంలో సఫలమైంది. అనూహ్యంగా భారతీయ జనతా పార్టీలోకి వలసలు ఆగిపోగా, కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు పెరగడంతో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పాటుగా బీజేపీ సైతం ప్రత్యామ్నాయ రేసులో కొనసాగితే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోయి అంతిమంగా అది బీఆర్ఎస్‌కు మేలు చేకూరుస్తుందని భావించిన కాంగ్రెస్, బీజేపీ హవా తిరోగమన దిశలో ఉన్న తరుణంలోనే పెద్ద ఎత్తున రాష్ట్ర, నియోజకవర్గ స్థాయిలో ప్రభావం చూపించే నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు వ్యూహాలకు పదును పెడుతోంది. ఈ క్రమంలో సానుకూల ఫలితాలతో ముందుకు సాగుతోంది. (మిగతా 2లో..)

## 'భారత్ జోడో' , 'భారత్ తోడో' సిద్ధాంతాల మధ్య పోరాటం: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ 'భారత్ జోడో' సిద్ధాంతానికి, బిజెపి 'భారత్ తోడో' ఆలోచనలకు మధ్య ప్రస్తుతం యుద్ధం నడుస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం బిజెపి వ్యతిరేక ఫ్రంట్ ఏర్పాటుకు రోడ్‌మ్యాప్ రూపొందించేందుకు ప్రతిపక్ష పార్టీల అగ్రనేతలు శుక్రవారం పాట్నాలో సమావేశమైన సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి హాజరవడానికి ముందు రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు మీడియాతో మాట్లాడారు. విద్వేషాన్ని, హింసను వ్యాపింప చేసి భారత్‌ను విభజించేందుకు బిజెపియత్నిస్తోందని మండిపడ్డారు. భారత్‌లో ఒకవైపు కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో సిద్ధాంతానికి, మరోవైపు బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల భారత్ తోడో సిద్ధాంతానికి మధ్య పోరాటం జరుగుతోందని అన్నారు. తమ పార్టీ పేదల పక్షాన నిలిచిందని, దీంతో బిజెపి నేతలు ఎన్ని ప్రదర్శనలు నిర్వహించినా కర్ణాటకలో గెలుపొందకలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ ఐక్యంగా పోరాడటంతోనే కర్ణాటకలో బిజెపి కనిపించకుండా పోయిందని స్పష్టం చేశారు. అదే విధంగా తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో కూడా కాంగ్రెస్ విజయం సాధించి తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ కేవలం ముగ్గురు సంపన్న వ్యక్తుల కోసం పనిచేస్తున్నారని దేశ ప్రజలంతా తెలుసుకున్నారని, కానీ కాంగ్రెస్ దేశ సంపద మొత్తం పేదలకు అందించేందుకు పనిచేస్తోందని అన్నారు. 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు ప్రతిపక్షాలన్నీ ఐక్యమవుతున్నాయని అన్నారు.

## పార్టీలు కలవడం కాదు.. ప్రజలు ఏకం కావాలి: కేటీఆర్





న్యూఢిల్లీ: బీహార్ రాజధాని పాట్నాలో ఇవాళ పలు విపక్ష పార్టీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఆ అంశంపై తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. రాజకీయ పార్టీలు ఒక్కటి కావడం ముఖ్యం కాదు అని, దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా.. ప్రజలంతా ఏకం కావడం ముఖ్యమని కేటీఆర్ అన్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలే కారణమని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీల వల్లే దేశంలో సమస్యలు ఉత్పన్నమైనట్లు చెప్పారు. ఒకవేళ విపక్ష పార్టీలన్నీ రాజకీయంగా బీజేపీ వైపో లేక కాంగ్రెస్ వైపో మళ్లితే అప్పుడు దేశానికి ఎటువంటి ప్రయోజనం ఉండదని ఆయన అన్నారు.కేంద్రం తీసుకు వచ్చిన యాంటీ ఫెడరల్ బిల్లును ఎందుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం లేదని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలపై ముఖ్యంగా ఢిల్లీ ప్రజలపై ఆ బిల్లుతో వత్తిడి తెస్తున్నారని మంత్రి ఆరోపించారు.

## అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం

కృష్ణా: ఏపీ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ప్రవీణ్‌పవార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోపిదేవిలో జల్‌జీవన్ మిషన్ పైప్‌లైన్ మంత్రి ప్రవీణ్‌పవార్ ప్రారంభించారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమంలో కేంద్రం నిధుల గురించి బోర్డుపై ఏపీ అధికారులు రాయకపోవడంతో మండిపడ్డారు. ప్రధాని ఫొటో లేకుండా, కేంద్ర నిధుల ప్రస్తావన లేకుండా ఎలా బోర్డు వేస్తారని, ఏడాదిగా ఎలాంటి వివరాలు లేకుండానే చేశారని RWS అధికారులను కేంద్ర మంత్రి నిలదీశారు. బోర్డు తొలగించి, ప్రధాని ఫొటో కూడా వేస్తామని అధికారులు తెలపడంతో బోర్డులో ప్రధాని ఫొటో ఒక్కటే వేయాలని ప్రవీణ్‌పవార్ ఆదేశాలు ఇచ్చారు.








## మత రాజకీయాలతో పేట్రేగుతున్న బీజేపీ : అశోక్ గెహ్లాట్

జైపూర్ : బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతున్నదని రాజస్థాన్ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ మండిపడ్డారు. కాషాయ నేతలు కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో తలమునకలైనప్పుడు మణిపూర్ అల్లర్లలో వంద మంది మరణించారని, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా మణిపూర్‌ను సందర్శించిన అనంతరం కూడా ఉద్రిక్తతలు కొనసాగాయని గెహ్లాట్ గుర్తుచేశారు. మణిపూర్ మండుతున్నా ఆ విషయాన్ని కేంద్రం సీరియస్‌గా తీసుకోవడంలో విఫలమవుతున్నదని అన్నారు. మతం పేరిట బీజేపీ రాజకీయాలు నడుపుతున్నదని ప్రజలు అర్థం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. (మిగతా 2లో..)

## పాలమూరు పనుల్లో పురోగతి..

### ఎదుల, కరివెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్లు రెడీ



హైదరాబాద్, : ఆరుదశాబ్దాల దక్షిణ తెలంగాణ ప్రజల నీటి గోస తీరే గడియలు ఆసన్నమవుతున్నాయి. ఏపీ సృష్టించిన అడ్డంకులను అధిగమించి సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ఐదు ప్రధాన జలాశయాల పనుల్లో పురోగతి ఉండటంతో పాటుగా ఎదుల, వట్టెం, కరివెన రిజర్వాయర్ల నిర్మాణపనులు దాదపుగా పూర్తి కావస్తుండగా ఎదుల రిజర్వాయర్ జూలై లో సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో పాలమూరు లోని కరువుపీడిత వలసప్రాంతాలకు నీటి సమస్యపరిష్కారం అవుతుందని అధికారులు అంచెనావేశారు. ఏదుల పంపుహౌజ్ విద్యుత్ లైన్లు, పంపుహౌజ్ మోటర్ల ఏర్పాటు పూర్తి కావడంతో పంపులను వెట్ రన్ చేసి పరిశీలించారు.నల్గొండజిల్లాలోని 400 కెవి.సబ్ స్టేషన్ నుంచి ఏదుల పంపు హౌసుకు విద్యుత్ సరఫరాఅవుతోంది. ఏదుల రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి కావస్తుండటంతో ఈ పథకం కీలకఘట్టానికి రంగం సిద్ధమైంది. సర్జిపూల్ నిర్మాణం చివరి దశలో ఉండటంతో త్వరలో ఎత్తిపోతలకు ఏదుల సిద్ధమవుతుంది. ఏదుల రిజర్వాయర్ నుంచి 29 కి.మీ ఓపెన్ కెనాల్ నిర్మాణ పనులు కూడపూర్తి అవుతున్నాయి. ఏదుల రిజర్వాయర్ కట్టపొడవు 7.716 కిలోమీటర్లు ఉండగా 6.55 టీఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మాణం జరుగుతుంది. ఈ రిజర్వాయర్ ఉమామహేశ్వరం ఎత్తిపోతలకు అనుసంధానం చేసి ఎగువప్రాంతాలకు తాగునీరు, సాగునీరు అందివ్వనున్నారు.అలాగే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు సంబంధించిన 5 రిజర్వాయర్ల పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. సముద్రమట్టానికి 269.735మీటర్ల ఎత్తులోకి కృష్ణా జలాలను 5దశల్లో ఎత్తిపోయడమే ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్టు ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలో లక్షా 3వేల ఎకరాలు, మహబూబ్ నగర్ జిల్లాలో 2లక్షల 35వేల ఎకరాలు, వికరాబాద్ లో 3లక్షల 42 వేలు, నారాయణపేట్ లో లక్షా 6వేలు, రంగారెడ్డి జిల్లాలో 3లక్షల 59వేలు నల్గొండ లక్షా 30వేల ఎకరాలు సాగులోకి రావడంతో పాటుగా 12 వందల గ్రామాలకు తాగునీరు అందనుంది. 21 ప్యాకేజీలుగా ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. (మిగతా 2లో..)

# దశాబ్ది సవాల్..

(మొదటి పేజీ తరువాయి)

**దశాబ్ది హాట్**

దశాబ్ది ఉత్సవాలను 22రోజుల పాటు నిర్వహించడం బీఆర్ఎస్‌కు అనూచహ్యంగా కలిసివచ్చింది. ఈ కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేలు, నేతలు గ్రామాలకు వెళ్ళాల్సి రావడం, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం కావడంతో ఆయా ప్రాంతాల్లో అంటీముట్టనట్లుగా ఉన్న ప్రజాప్రతినిధులతో సర్దుబాట్లు చేసుకోవడానికి, సమస్యలు పరిష్కరించుకోవడానికి ఆస్కారం ఏర్పరిచింది. ప్రభుత్వం ఆయా రంగాల్లో చేసిన ప్రగతిని ఆయా వర్గాల ప్రజలకు చెప్పే అవకాశం దక్కింది. దీని ద్వారా అద్భుత ప్రయోజనాలు చేకూరాయని నేతలు లెక్కలు వేసు కుంటున్నారు. ఆత్మీయ సమ్మేళనాలతో పార్టీ పరంగా ఉన్న సమస్యలను దిద్దుకునే అవకాశం ఇచ్చిన సీఎం కేసీఆర్, దశాబ్ది ఉత్సవాలతో ప్రజలతో అనుబంధం పెంచే వ్యూచహంతో సక్సెస్ అయ్యారు. ఇక టికెట్ వడపోతలపై కూడా నజర్ పెట్టారు. నేతల గ్రాఫ్‌ను చక్కదిద్దే సూచనలు చేస్తున్నారు.

**రసవత్తరం**

రసవత్తర రాజకీయాలకు తెలంగాణ వేదికగా మారింది. కర్నాటక ఫలితంతో ఒక్కసారిగా పుంజుకున్న కాంగ్రెస్, వలసలను ఆకర్షించడంలో బీజేపీకన్నా ముందుంది. వలస నేతలకంటే సంప్రదాయ నేతలు, ఆది నుండీ పార్టీనే నమ్ముకున్న నేతలకు ప్రాధాన్యమిస్తున్న బీజేపీ.. అదే పంథాలో ముందుకు సాగాలని డిసైడైనట్లు చర్యలు స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్‌లోకి వెళ్ళలేని నేతలు, ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులతో పాటు వివిధ జిల్లాలకు చెందిన అనేకమంది నేతలతో చర్చలు జరిపిన కాంగ్రెస్ రానున్నరోజుల్లో మరికొన్ని సంచలనాలు ఉంటాయని చెబుతోంది. పలు ఉప ఎన్నికల్లో అనూహ్యంగా మూడోస్థాయికి పడిపోయిన కాంగ్రెస్ ఇపుడు ఎన్నికల ముంగిట ఒక్కసారిగా నేతలను ఆకర్షించేస్థాయికి చేరడం ఆసక్తికర పరిణామంగా చెబుతున్నారు. పలు పార్టీల విలీనాలపై చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల ముందు జరిగే జంపింగ్‌లు ముందే సాగుతున్నాయి. ఏఐసీసీ తెలంగాణ ఎన్నికలను ఈసారి సీరియస్‌గా తీసుకుంటుండగా, రాహుల్ గాంధీ ఈనెల 25న తెలంగాణ నేతలతో భేటీ కానున్నారు. మరోవైపు బీజేపీ కేంద్ర నేతల పర్యటనలు రద్దు కావడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికీ బీఆర్ఎస్ దుర్భేద్యంగా.. తిరుగులేనివిధంగా ఉండగా, రానున్న రోజుల్లో రాజకీయం ఏ వైపు మలుపులు తిరుగుతుందోనన్న ఆసక్తి నెలకొంది. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ అసెంబ్లి%ఎ% ఎన్నికల కసరత్తును ఇప్పటికే ప్రారంభించింది.

### మత రాజకీయాలతో పేట్రేగుతున్న బీజేపీ : అశోక్ గెహ్లాట్

(మొదటి పేజీ తరువాయి)

ఇక అంతకుముందు పట్నాలో విపక్ష నేతల భేటీకి ముందు పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మాట్లాడారు. బిహార్‌లో కాంగ్రెస్ విజయం సాధిస్తే అది దేశవ్యాప్తంగా పార్టీ పునరుత్తేజానికి దోహదం చేస్తుందని ఖర్గే అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం సదకత్ ఆశ్రమ్‌లో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడారు. దేశం కోసం, దేశ ప్రజాస్వామ్య కోసం ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. రాహుల్ గాంధీ ప్రారంభించిన కార్యక్రమాన్ని మనం ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ తాము సామాన్యుడి వెన్నంట నిలిస్తే బీజేపీ మాత్రం కేవలం ఇద్దరు ముగ్గురు అత్యంత సంపన్నులు, బడా పారిశ్రామికవేత్తలకే మేలు చేస్తోందని మండిపడ్డారు. త్వరలో ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్దాన్, చత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, బీజేపీ తమ దరిదాపుల్లోకి రాదని రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ఇక రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని మట్టికరిపించేందుకు అవసరమైన వ్యూహాలను రూపొందించేందుకు బిహార్ సీఎం నితీష్ కుమార్ నివాసంలో విపక్ష నేతలు సమావేశమయ్యారు.

# పాలమూరు పనుల్లో పురోగతి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు పూర్తి స్థాయి అంచనావ్యయం 22వేల 935 కోట్లు. అయితే ఇప్పటివరకుసుమారు కేటాయయించిన బడ్జెట్ లో 75 శాతం నిదులతో పనులు పూర్తి అయ్యాయి.

**గడువులోగా పనులు పూర్తి అవుతాయి..**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సిఈ హమీద్ ఖాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలమేరకు నిర్ణీత గడువు లోగా పనులు పూర్తి చేయనున్నట్లు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సీఈ హమీద్ ఖాన్ చెప్పారు. నార్లాపూర్, ఎదుల, వట్టెం, కరివెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్ల పనులు పురోగతిలో ఉండగా ఏదుల, ఉద్దండాపూర్, కరివెన పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోత పథకం ద్వారా తొలిదశలో ఫ్లోరైడ్ పీడత ప్రాంతాలు, కరువు పీడిత ప్రాంతాల్లో తాగునీరు అందివ్వనున్నట్లు చెప్పారు. జూలై, ఆగస్టులోగా ప్రభుత్వం ఆదేశించిన పనులు పూర్తి కానున్నాయని చెప్పారు.

## శంకరపట్నంలో డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులు



శంకరపట్నం జూన్ 23 ప్రజాపాలన రిపోర్టర్: భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సంధర్భంగా బలిదాన్ దివాస్ ను శుక్రవారం శంకరపట్టనం మండల కేంద్రములొ బిజెపి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు పేసరి వీరార్జున్, కార్యదర్శి వడ్లకొండ రాజేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కనుకం సాగర్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు బిజిలి సారయ్య, గొల్లపల్లి శ్రీనివాస్, అన్నడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అమెరికా పర్యటన సందర్భంగా భారతదేశంలో సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి సంబంధించిన ప్రకటనలు



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోనే సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయాలనే దార్శనికతను భారతదేశానికి అందించారు. 1 జనవరి 2022న, భారతదేశం యొక్క సెమీకండక్టర్ ప్రోగ్రామ్ ప్రకటించబడింది. ఈ కార్యక్రమం భారతదేశంలో సంపూర్ణ సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడంపై స్పష్టమైన దృష్టి కలిగి ఉంది.గౌరవ ప్రధాని మోడీ అమెరికాలో చేసిన సెమీకండక్టర్లకు సంబంధించిన 3 ప్రకటనలు సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసే దిశగా ప్రధాని ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి.భారతదేశంలో కొత్త సెమీకండక్టర్ యూనిట్‌ను నిర్మించడానికి మైక్రోన్ టెక్నాలజీ ఇంక్. రాబోయే 5 సంవత్సరాలలో 2.75 బిలియన్ డాలర్లు (రూ. 22,000 కోట్ల కంటే ఎక్కువ) పెట్టుబడి పెడుతుందని మొదటి ప్రకటన. ప్రపంచంలోని టాప్ 10 అతిపెద్ద సెమీకండక్టర్ కంపెనీలలో మైక్రోన్ ఒకటి. మైక్రోన్ ఇండియా యూనిట్ పి సి లు, నెట్‌వర్క్ పరికరాలు మరియు డేటా సెంటర్లలో ఉపయోగించే మెమరీ మరియు స్టోరేజ్ ఉత్పత్తులను తయారు చేస్తుంది. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 5,000 మందికి మరియు పరోక్షంగా 15,000 మందికి ఉపాధి లభిస్తుంది. బెంగళూరులో ఇంజినీరింగ్ కేంద్రాన్ని నెలకొల్పేందుకు అప్లైడ్ మెటీరియల్స్, రాబోయే 4 సంవత్సరాలలో 400 మిలియన్ యు ఎస్ డాలర్లు (రూ. 3,000 కోట్ల కంటే ఎక్కువ) పెట్టుబడి పెడుతుందని రెండవ ప్రకటన. అప్లైడ్ మెటీరియల్స్ సెమీకండక్టర్ పరికరాలు, సేవలు మరియు సాఫ్ట్‌వేర్‌ల యొక్క ప్రముఖ సరఫరాదారు.

మూడవ ప్రకటన :: సెమీకండక్టర్ పరిశ్రమ కోసం మెరుగైన శిక్షణ ఇవ్వడానికి లామ్ రీసెర్చ్ ఇండియా సెమీకండక్టర్ మిషన్‌తో కలిసి పనిచేస్తుంది . లామ్ యొక్క "సెమివర్స్" వర్చువల్ సొల్యూషన్ భారతదేశంలోని 60,000 మంది ఇంజనీర్లకు వచ్చే 10 సంవత్సరాలలో శిక్షణ ఇవ్వడానికి సహాయపడుతుంది భారతదేశం పూర్తి సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసే లక్ష్యాన్ని సాధించడంలో ప్రధాన పురోగతిగా నిరూపించబడతాయి.గత 40 సంవత్సరాలుగా భారతదేశంలో సెమీకండక్టర్ పరిశ్రమను నిర్మించేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయి. అయితే, ఇప్పుడు మాత్రమే, గౌరవ ప్రధాని మోదీ యొక్క దూరదృష్టితో కూడిన నాయకత్వం ఫలితంగా, భారతదేశం యొక్క కల నెరవేరుతోంది. సెమీకండక్టర్ సరఫరా విభాగంలో విశ్వసనీయ భాగస్వామిగా ప్రపంచం మొత్తం... భారతదేశాన్ని చూస్తోంది. మన దైనందిన జీవితంలో ఉపయోగించే మొబైల్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, టీవీ, కార్లు, రైళ్లు మొదలైన అనేక వస్తువులలో సెమీకండక్టర్ చిప్‌లు ప్రధానమైనవి.

## విద్యార్థిని సన్మానించిన జిల్లా విద్యాధికారి



శంకరపట్నం జూన్ 23 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం కేశవపట్నంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదో తరగతి ఫలితాల రీవెరిఫికేషన్ లో 10/10 జిపిఏ సాధించిన కేశవపట్నం గ్రామానికి చెందిన కొత్తపల్లి వైష్ణవి అనే విద్యార్థిని "క్లాస్ మేట్ క్లబ్" ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు శాలువాతో ఘనంగా సన్మానించి బొకెను అందజేశారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య బోధన జరుగుతుందని అందుకు నిదర్శనమే పదవ తరగతిలో 10/10 జిపిఏ సాధించడం అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ఉత్తమ ఫలితాలను సాధించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆరెపల్లి మమత గౌతమిని డిఈవో అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఇప్పలపల్లి చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్ చైర్మన్ పై వీగిపోయిన అవిశ్వాసం



శంకరపట్నం జూన్ 23 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం తాడికల్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఇటీవలే చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం పెట్టిన డైరెక్టర్లు శుక్రవారం జిల్లా సహకార అధికారి సి.శ్రీమాల ఆధ్వర్యంలో నిర్వహించిన బలనిరూపణలో మొత్తంగా 13 మంది డైరెక్టర్లు ఉండగా బలనిరూపణలో 8మంది సభ్యులే హాజరు కావడంతో సంఖ్యా బలం లేక అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతో మధుకర్ రెడ్డి చైర్మన్ పదవీలో కొనసాగనున్నారు. గత కొద్దిరోజులుగా మండలంలో హై టెన్షన్ రేపిన ఈ అవిశ్వాస ప్రక్రియ ఈరోజుతో చల్లబడింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్టర్ శైలజ, నోడల్ అధికారి రామచంద్రు సిబ్బంది రమ్య, తాడికల్ వ్యవసాయ సహకార సంఘం సీఈఓ కొరిమి వేణుగోపాల్, సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుతో మృతి...



శంకరపట్నం :విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ గుండెపోటుకు గురై మృతి చెందిన ఘటన కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. గ్రామస్తులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం. కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పెరుమల్ల పరంధాములు 1989 సంవత్సరములు కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో ఉద్యోగంలో చేరిన పరంధాములు సేవా భావముతో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. పరంధాములు సేవలను గుర్తించి పోలీస్ శాఖ అధికారులు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి కల్పించారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో పరంధాములు హుజురాబాద్ సబ్ జైల్లో గత కొన్ని రోజుల నుండి డిప్యూటేషన్ పై డిప్యూటేషన్ పై జైలు డ్యూటీ నిర్వహిస్తున్న పరంధాములకు, శుక్రవారం హుజురాబాద్ జైలు డ్యూటీలో ఉన్న పరంధాములకు చాతిలో నొప్పిగా ఉందంటూ కరీంనగర్ లో ఉన్న కుటుంబ సభ్యులకు, తోటి మిత్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి, కరీంనగర్ కు బస్సులో బయలుదేరిన పరంధాములు పరిస్థితి విషమంగా ఉండడంతో కేశవపట్నంలో బస్సులో నుంచి క్రిందికి దించి, కేశవ పట్నం లో ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో హెడ్ కానిస్టేబుల్ పరంధాములకు




చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతదేహాన్ని హుజురాబాద్ రూరల్ సిఐ బూర్గుల సంతోష్ కుమార్, కేశవపట్నం ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్ సందర్శించారు. శోకసముద్రంలో పరంధాముల కుటుంబ సభ్యులు..తండ్రి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం అందుకున్న పరంధాములు కుటుంబ సభ్యులు కేశవపట్నం కు చేరుకొని ఆయన పరిస్థితిని చూసి శోకసముద్రంలో మునిగిపోయారు. పరంధాముల హఠాత్ మరణంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు కల్మకున్నాయి.

# పల్నాడులో జాన్ బీ శపథం

గుంటూరు, జూన్ 23, :అది పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేట. పల్నాడు పగ, ప్రతీకారాలకు పెట్టింది పేరు. ఒక్కసారి శపథం చేశారంటే.. ఆ మాటకు కట్టుబడి ఉంటారంతే.. అలా జరిగిందే ఈ ఘటన.. ఓ మహిళ శపథం చేసి మరి ప్రతీకారం తీర్చుకుంది. నర్సరావుపేట పట్టణంలోని ఎస్ ఆర్ కే టీ కాలనీలో జాన్‌బీ అనే మహిళ నివసిస్తుండేది. అదే కాలనీలో ఉండే బాజీతో వివాహేతర సంబంధం ఉంది. బాజీ పై రౌడీ షీట్ ఉంది. ఈ వివాహేతర సంబంధం ఉందని తెలుసుకున్న జాన్‌బీ కొడుకు సుభానికి తెలిసింది. దీంతో బాజీ ఆస్తిలో వాటా కావాలంటూ సుభానీ వేధించడం మొదలు పెట్టాడు.వేధింపులు తట్టుకోలేని బాజీ ఒకరోజు సుభానీకి మద్యం పోయించి హత్య చేశాడు. పాల వ్యానులో మృతదేహాన్ని పడేశాడు. ఈ విషయం తెలుసుకున్న జాన్ బీ.. బాజీతో గొడవ పడింది. తన కొడుకు అడ్రస్ చెప్పాలంటూ గట్టిగా ప్రశ్నించింది. దీంతో బాజీ సుభానీని చంపినట్లు ఒప్పుకొని మృతదేహాన్ని చూపించాడు. కొడుకు మృతదేహాన్ని చూసిన జాన్ బి కన్నీరు మున్నీరుగా విలపించింది. అదే కొడుకు మృతదేహం వద్ద తన కొడుకును చంపిన వారినందరినీ చంపి తీరుతానని శపథం చేసింది.అప్పటినుంచి తన పగ తీర్చుకునే పనిలో పడింది. ఎనిమిది నెలల కిందట సుభాని హత్య కేసులో బాజీకి సహకరించిన అల్లా కాశీంను తన అనుచరులతో కలిసి హత్య చేసింది. ఈ కేసులో ఆరు నెలల పాటు జైల్లో గడిపివచ్చింది. అనంతరం తన కొడుకును పొట్టన పెట్టుకున్న బాజీని హత్య చేసేందుకు సిద్ధమైంది. నిన్న ఒంటరిగా దొరికిన బాజీ కళ్ళలో కారం కొట్టి మరీ చంపేశారు. అంతేకాకుండా మృతదేహాన్ని దహనం చేసేందుకు ప్రయత్నించారు.స్థానికులు గమనించడంతో మృతదేహంపై మట్టి పోసి అక్కడ నుండి జారుకున్నారు. రౌడీ షీటర్ బాజీ హత్యతో రంగంలోకి దిగిన పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. కాగా.. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## ప్రైవేట్ సంస్థకు సీనరేజ్ వసూళ్లు

గుంటూరు, జూన్ 23, :ఏపీ సర్కార్ కు వేల కోట్లలో లీజులు ఇస్తున్న శాఖకు నామమాత్రపు సీనరేజ్ వసూలు చేయడం మాత్రం బరువైపోతోందట. వసూళ్లు చేసిపెట్టే సంస్థలకు కమిషన్ రూపంలో ఆదాయాన్ని సమకూర్చాలని సర్కారు యోచిస్తోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు గనుల శాఖ తెరపైకి తీసుకువచ్చింది. ఇక ఖనిజాలను తీసుకువెళ్లే వాహనాలు బరువు చెక్‌చేసుకునే వేయింగ్ మిషన్లను కూడా ప్రయివేటుకు కట్టబెట్టాలని దాదాపుగా నిర్ణయించింది.కొద్ది రోజుల క్రితం జరిగిన సమావేశంలో ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా 6388 గనులను లీజుకు ఇచ్చారు. ఇప్పటివరకు వీటిపై అధికారం మైనింగ్ శాఖకే ఉంది. అయితే ఖనిజ రవాణా, సీనరేజ్‌లను వసూలు చేయడం శాఖలోని సిబ్బందికి కష్టంగా మారుతున్నట్లు ఆ శాఖ చెబుతోంది. సరైన దృష్టి సారించకపోవడం వల్ల ఆర్థికంగా నష్టం వాటిల్లుతున్నట్లు చెబుతున్నారు. అందుకే జిల్లాను ఒక యూనిట్‌గా గుర్తించి అక్కడ సీనరేజ్ వసూళ్ల బాధ్యతలను ప్రయివేటు సంస్థలకు అప్పగించాలని నిర్ణయించారు. దీనికి థర్డ్ పార్టీ అని ఒక ముద్దు పేరు కూడా పెట్టనున్నారు. ఇలా ప్రయివేటుకు వసూళ్ల బాధ్యత అప్పగించడం వల్ల 35 నుంచి 40 శాతం అదనపు ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం సీనరేజ్ ద్వారా గత మూడేళ్లలో సగటున రూ. 1,261 కోట్లు ఆదాయం వస్తుండగా, ప్రయివేటుకు అప్పగించడం ద్వారా రూ. 1,765 కోట్లు వస్తుందని అధికారులు అరచనా వేస్తున్నారు. అయితే 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ. 1643 కోట్లు వసూలైన విషయం గమనిస్తే ఇది ప్రయివేటుకి ఇచ్చిన తరువాత వచ్చే అంచనా ఆదాయంకన్నా 122 కోట్లు మాత్రమే తక్కువ.గనుల తవ్వకాల అనంతరం ఖనిజాన్ని రవాణా చేసే సమయంలో భారీగా అక్రమాలు జరుగుతున్నట్లు చాలాకాలంగా ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. దీనిని గుర్తించడంలో, అరికట్టడంలో ఆ శాఖ సిబ్బంది విఫలమవుతున్నారు. అయితే ఇది నిర్లక్ష్యం కాదని, ఒత్తిడి వల్లనే అని చెబుతున్న అధికారులు తరలింపు సమయంలో వాటి బరువును తూచేందుకు గనులకు సమీపంలోనే వేబ్రిడ్జిలను ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తోంది. అయితే ఇవి కూడా ప్రయివేటు రంగం ద్వారానే ఏర్పాటుచేయాలని భావిస్తుండడం విశేషం. వేబ్రిడ్జిల వద్ద, క్వారీల వద్ద సిసి కెమేరాలను కూడా ఏర్పాటుచేయాలని ప్రతిపాదిస్తున్నారుగ్రానైట్ వంటి ఖనిజాలపై సీనరేజ్‌ను వసూలు చేసే సమయంలో వాటి ఘనపుటడుగులు, విస్తీర్ణం ఆధారంగా లెక్కించేవారు. అయితే తాజాగా ఖనిజం బరువు ఆధారంగా సీనరేజ్‌ను లెక్కించాలన్న కొత్త ప్రతిపాదన కూడా తెరపైకి తీసుకువస్తున్నారు.

## చిడిగిద్ద ఎంపీటీసీ మహమ్మద్ ఇక్బాల్ ను పరామర్శించిన నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సున్నపు వసంతం



చేవెళ్ల,జూన్ 23 (ప్రజా పాలన):చేవెళ్ల నియోజకవర్గం నవపేట్ మండలం చిడిగిద్ద ఎంపిటిసి సభ్యుడు మహమ్మద్ ఇక్బాల్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం ఆయన నివాసంనికి వెళ్లి పరామర్శించారు. కాలు విరిగి పోవడంతో మూడు నెలలుగా విశ్రాంతి తీసుకుంటున్న ఇక్బాల్ ని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బి బ్లాక్ అధ్యక్షుడు పోలీసు మధుసూదన్ రెడ్డి, నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆలంపల్లి వీరేందర్ రెడ్డి, ఆర్కతల గ్రామ సర్పంచ్ వడ్డే రాములు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఘనపురం ప్రసాద్, చేవెళ్ల నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ మాణిక్యం , చేవెళ్ల నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షుడు శమియోధిన్ ,జిల్లా ఎస్.సి. సెల్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మేనేపల్లి సురేష్‌లతో కలిసి పరామర్శించారు.

## క్రీడాకారులు జిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలో నిలబెట్టాలి: రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్

సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: క్రీడలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచి ప్రతి క్రీడాకారుడు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపును సాదించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలబెట్టాలని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్ అన్నారు.




ముప్పై ఏడవ అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఒలింపిక్ స్టీరింగ్ కమిటీ, జిల్లా యువజన క్రీడల శాఖల ఆధ్వర్యంలో ఒలింపిక్ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతప్రభాకర్ హాజరై ఒలింపిక్ టార్చ్ ను వెలిగించి జండాను ఊపి రన్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి రామచందర్ రావు, జూడో అసోసియేషన్ అధ్యక్షుడు పట్నం మాణిక్యం, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పులిమామిడి రాజు, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, మాజీ సిడిసి చైర్మన్ విజయేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ రామప్ప, పి ఇ టి లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 130 రోజులుగా ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటం

### చూసి చూడనట్టు మొహం చాటేస్తున్న ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు

### గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలి

### లేదంటే బీజాపూర్ జాతీయ రహదారిని నిర్బంధించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య





చేవెళ్ల జూన్ 23, (ప్రజాపాలన): చేవెళ్ల మండల కేంద్రంలోని 75వ సర్వే నెంబర్ లో ఉన్న నాలుగు ఎకరాల ఐదు గంటల భూమిలో 130 రోజులుగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని భూ పోరాటం చేస్తున్న వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చి, కనీసం వస్తువులు కల్పించాలని సిపిఐ రాష్ట్ర జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య వండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 130 రోజులుగా ఇల్లు లేని నిరుపేదలు ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేసుకుని భూ పోరాటం చేస్తా ఉంటే, సమస్యలను పరిష్కరించాల్సిన స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రజా ప్రతినిధులు అధికారులు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించకుండా చూసి చూడనట్టు ముఖం చాటేస్తున్నటాన్ని ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఎలక్షన్ టైం లో ఓట్ల కోసం ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ ఓట్లు అడుక్కునే నాయకులు పేదల పక్షాన ఉంటాం పేదల కోసవే పని చేస్తాము,అనే నాయకులు ఈరోజు పేద ప్రజలు నిరుపేదలు 50 గజాల ఇండ్ల జాగాల కోసం భూ పోరాటం చేస్తా ఉంటే వీరికి కంటి నిండా నిద్ర ఎలా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎలక్షన్లు వస్తున్నాయని ఈరోజు కేసీఆర్ ప్రభుత్వం బీసీలకు లక్ష రూపాయలు ఇస్తామని ఒకపక్క తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు జరుపుతూ క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు రాక కొన్ని వేల మంది ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీల కు ఇచ్చే లక్ష రూపాయల సహాయం ముగింపు తేదీని పొడిగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వకపోతే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును ముట్టడి చేస్తామని అదేవిధంగా బీజాపూర్ జాతీయ రహదారిని కూడా దిగ్బంధిస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు సుభాన్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తిరెడ్డి సహాయ కార్యదర్శి ఎం డి మక్బుల్ మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య శంకరపల్లి మండల కార్యదర్శి సుధీర్ సీనియర్ నాయకులు శౌరీలు బి కే యం యు జిల్లా అధ్యక్షుడు అంజయ్య మండల కార్యదర్శి మల్లేష్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల విజయమ్మ సాయిలమ్మ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ బి ఓ సి మండల కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మాదకద్రవ్యాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు: జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయి





ఆసిఫాబాద్ జిల్లా జూన్ 23 (ప్రజాపాలన, ప్రతినిధి): జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధిత అధికారుల సమన్వయంతో పూర్తి స్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 26న మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించవలసిన కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని 26వ తేదీన జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి పాఠశాల, కళాశాలలో మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, జిల్లా కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, మారుమూల గ్రామాలలో విద్యార్థులు పొగాకు ఉత్పత్తులకు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 26న నిర్వహించే ర్యాలీ, అవగాహన కార్యక్రమాలలో జిల్లాస్థాయిలో జిల్లా అధికారులు, మండల స్థాయిలో ఆయా మండలాల అధికారులు పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ,సంక్షేమ అధికారి సావిత్రి, వ్యవసాయ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల

**పలు కుటుంబాలను పరామర్శించి, రైతు బీమా చెక్కు పంపిణీ అందజేత**




బోనకల్ జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు శుక్రవారం పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు బాధావత్ హుస్సేన్ తండ్రి వెంకటేశ్వర్లు గురువారం గుండెపోటుతో మరణించగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా ప్రమాదవశాత్తు గాయపడిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య జాలును పరామర్శించారు. అనంతరం ఇటీవల మరణించిన నునావత్ దూద కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఇటీవల మరణించిన గుగులోత్ గమిలి కుటుంబాన్ని పరామర్శించి రైతు బీమా చెక్కును వారి కుటుంబానికి అందజేశారు. గ్రామంలోఇటీవల మరణించిన గుగులోతు రాములు కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం మండల పరిధిలోని చిన్న బీరవెల్లిలో మరణించిన కొప్పుల దాసు పార్థీవ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, బీఆర్ఎస్ పార్టీ బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు, బోనకల్ సహకార సంఘం అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పోటు వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, రావినూతల గ్రామ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, మండల రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సైదా, బోనకల్ గ్రామ రైతుబంధు కన్వీనర్ మోర్ల నరసింహారావు, రజక సంఘం నాయకులు తమ్మారపు బ్రహ్మయ్య, బీఆర్ఎస్ పార్టీ బోనకల్ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధి దిశగా చర్యలు: అదనపు కలెక్టర్ చాహత్ బాజ్పాయి



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 23 (ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో విద్యారంగం అభివృద్ధి దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం రౌటసంకపల్లె గ్రామంలోని శాటిలైట్ సెంటర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు కంప్యూటర్ పై ప్రాథమిక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,విద్యాశాఖ, అనుబంధ శాఖల సమన్వయంతో మారుమూల ప్రాంతాలలో సైతం విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మెంగుడుబాయిగూడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పిల్లలకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, పిల్లల బరువు, ఎత్తు, ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చేపట్టిన "మన ఊరు మన బడి" కార్యక్రమ అభివృద్ధి పనులను పరిశీలించారు. పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మంజూరైన ట్యాబ్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 24, జూన్ 2023

# ఆ మాటల్లో ఆంతర్యమేంటి?

'రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన ప్రతిపాదన మేరకు హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధానిగా చేయాలి. దీనికి అన్ని రాజకీయపార్టీలు కలిసిరావాలి' అని బీజేపీ సీనియర్ నేత, మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని ఆయన ఒకవైపు చెప్తూనే అన్ని పార్టీలు కలిసి వస్తే రెండో రాజధాని ఏర్పడుతుందని ధీమాగా చెప్పడంలో ఆంతర్యంపై పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. విద్యాసాగర్‌రావు ఏ హోదాలో ఈ మాట చెప్పారు? బహుశా ఇది బీజేపీ ఆలోచనా? అనే అనుమానాలకు బలం చేకూర్చుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కూడా ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌ను రెండో రాజధాని చేసే విషయంపై పార్టీలో చర్చిస్తామని చెప్పడంతో ఇది విద్యాసాగర్‌రావు వ్యక్తిగత నిర్ణయం కాదన్నది తేలిపోయింది. దీంతో బీజేపీ నాయకులు చల్లకు వచ్చి ముంత దాచినట్టు పార్టీ అభిప్రాయాన్ని తమ వ్యక్తిగత అభిప్రాయంగా చెప్తున్నా వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయాలన్న ఆలోచన వెనుక తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర ఉన్నదా? అనే కోణంలో రాజకీయ పరిశీలకులు అనుమానిస్తున్నారు. ఎంతోమంది బలిదానాలు, దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని చూసి ఓర్వలేక బీజేపీ ఈ అంశాన్ని తెరపైకి తీసుకువస్తుందా? అనే అనుమానాలను తెలంగాణవాదుల్లోనూ కలుగుతున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఎదుగుదలను చూసి ఓర్వలేని తనమా? లేక తమ పార్టీకి రాజకీయంగా లబ్ధి చేకూర్చని తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్రపూరిత వ్యూహంతో బీజేపీ నేతలు ఈ ప్రతిపాదన చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్‌ను రెండో రాజధానిగా అంగీకరించిన మరుక్షణం కేంద్రపాలిత ప్రాంతంగా మారుతుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఢిల్లీ దేశ రాజధాని అయినందుకే అది కేంద్ర పాలిత ప్రాంతమైంది. అలాగే హైదరాబాద్ రెండో రాజధాని అయితే కేంద్ర పాలిత ప్రాంతం కాకుండా ఎలా ఉంటుంది?. ఇదే హైదరాబాద్ రెండో రాజధాని చేయలన్న ప్రతిపాదన వెనుక ఉన్న అసలు కుట్ర. హైదరాబాద్‌ను రెండో రాజధాని చేయాలన్న ప్రతిపాదన కొత్తదేమి కాదు. రాష్ట్ర విభజన సందర్భంగా సమైక్యవాదుల నుంచి ఈ డిమాండ్ వచ్చింది కూడా. తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకించిన విషయం తెలిసిందే. అప్పుడు సమైక్యవాదుల నుంచి వచ్చిన డిమాండ్ ప్రస్తుతం తెలంగాణ బీజేపీ నాయకుల నుంచి రావటం ఆశ్చర్యం కలిగించే అంశం. తెలంగాణలో బీజేపీకి భవిష్యత్ లేదన్న అంచనాతో రాష్ట్ర అస్తిత్వాన్ని కూడా దెబ్బతీయడానికి వారు వెనుకాడటం లేదని తెలంగాణవాదలు మండిపడుతున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ప్రజలు ఎన్నుకున్న ఆప్ ప్రభుత్వాన్ని కేంద్రపాలిత ప్రాంతమన్న సాకుతో లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్ని ఇబ్బందులు పెడుతున్నది ప్రత్యక్షంగా చూస్తున్నదే.ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకుండాపోయింది. కేంద్రపాలిత ప్రాంతమైనప్పటికీ అక్కడ ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వానికే సర్వాధికారాలుంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినప్పటికీ అత్యున్నత కోర్టు ఆదేశాలను ఖాతరు చేయకుండా లెఫ్టినెంట్ గవర్నర్‌కు సర్వాధికారాలు కట్టబెట్టే విధంగా ఆర్డినెన్స్ తీసుకురావడానికి కేంద్రం యత్నిస్తున్న విషయం తెలిసిందే. ఢిల్లీ ప్రభుత్వం అక్కడ కేంద్రపాలిత ప్రాంతం కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఒకవైపు ప్రత్యక్షంగా చూస్తూ బీజేపీ నాయకులు రెండో రాజధాని జపం చేయడంలో మర్మం ఏమిటి? తెలంగాణకు హైదరాబాద్ తలకాయనే కాదు, గుండెకాయ కూడా. దేశానికి రెండో రాజధాని అయితే హైదరాబాద్‌కు ఏదో ఒరుగుతుందన్నట్టుగా బీజేపీ నాయకులు భుజాలు ఎగిరేస్తున్నారు. కానీ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం ఎదుర్కోబోయే ఇక్కట్లపై బీజేపీ నాయకులకు సోయి లేకపోవడమా? లేక బీజేపీ అధినాయకత్వం ఆడిస్తున్న నాటకంలో పావులుగా మారారా? అనే కోణంలో అనుమానించక తప్పదు. కర్ణాటక ఫలితాల అనంతరం దక్షిణాదిలో బీజేపీకి స్థానం లేదని తేలిపోయింది. తెలంగాణలోనూ బీజేపీకి శృంగభంగం తప్పదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ కారణంగానే రెండో రాజధాని అంశాన్ని బీజేపీ తెరపైకి తీసుకవచ్చి ఉంటుందని భావిస్తున్నారు.తెలంగాణ పట్ల బీజేపీ మొదటినుంచి విద్వేషపూరిత వైఖరినే చాటుకుంటూ వస్తున్నది. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయడం మొదలుకొని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బలహీనపరిచే ఎమ్మెల్యేలకు ఎర వరకు పన్నని కుట్రలేదు. తెలంగాణ రాష్ట్ర అవతరణనే పార్లమెంట్ సాక్షిగా 'తల్లిని చంపి బిడ్డను బతికించారు' అని ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని అవహేళన చేసిన బీజేపీని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు. హైదరాబాద్‌ను వదలుకునేటట్టు అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు జాప్యం జరిగి ఉండేది కాదు. హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమనేత కేసీఆర్ చివరిదాకా రాజీలేని పోరాటం చేయాల్సి వచ్చింది. అసలు హైదరాబాద్ లేని తెలంగాణ రాష్ట్రాన్ని ఊహించుకోగలమా? అందుకు తెలంగాణ ప్రజలు అంగీకరిస్తారా?. ఈ సోయి అయినా తెలంగాణ బీజేపీ నేతలకు లేకుంటే ఎట్ల? ఎవరి కోసం, ఎవరి తరఫున వారు ఈ రెండో రాజధాని ప్రతిపాదనను చేస్తున్నారు? సూటిగా సమాధానం చెప్పగలరా?.హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధాని చేయాలని అంబేద్కర్ రాజ్యాంగంలో రాశారని బీజేపీ నాయకులు వక్రభాష్యం చెప్తున్నారు. ఈ అంశం రాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావించలేదు. భాషాప్రయుక్త రాష్ట్రాలపై 'థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్' అనే పుస్తకంలో (1955) అంబేద్కర్ తన వ్యక్తిగత ఆలోచనలను పంచుకున్నారు. హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధాని చేయాలన్న దానికి అంబేద్కర్ కొన్ని కారణాలు చూపారు. రాజధాని ఢిల్లీకి శత్రుదేశాలైన పాకిస్థాన్ 300 కి.మీ. చైనా సరిహద్దు 500 కి.మీ. దూరంలో ఉండటం దేశానికి క్షేమకరం కాదని 1955లో అంబేద్కర్ అప్పటి కాలమాన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చేశారు. అప్పటి పరిస్థితులు వేరు, ప్రస్తుత పరిస్థితులు వేరు. పెరిగిన టెక్నాలజీ కారణంగా శత్రు దేశాలు దాడి చేయాలనుకుంటే ఢిల్లీ అయినా ఒక్కటే, హైదరాబాద్ అయినా ఒక్కటే. దూరాభారం అనేది ప్రస్తుత పరిస్థితుల్లో అసలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశమే కాదు. దక్షిణాదికి ఉత్తరాదికి మధ్య అంతరాన్ని తొలగించడానికి హైదరాబాద్‌ను రెండో రాజధానిగా చేయడం మంచిదేనని కొందరి వాదన. హైదరాబాద్‌ను రెండో రాజధాని చేసినంత మాత్రాన అంతరం తొలిగిపోతుందా? హైదరాబాదే ఎందుకు? బెంగళూరును చేయాలని కర్ణాటక, చెన్నైని చేయాలని తమిళనాడు ప్రభుత్వాలు కూడా గతంలో డిమాండ్ చేశాయి. మరి దీనికి బీజేపీ నాయకులు ఏం సమాధానం చెప్తారు. ఇక్కడో విషయం స్పష్టంగా అర్థమవుతుంది.నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదికి తగ్గబోయే ప్రాతినిధ్యంపై ఎందుకు మాట్లాడం లేదు. దేశ జనాభాలో 18 శాతమే ఉన్న దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీకి 36 శాతం కాంట్రిబ్యూషన్ అందిస్తున్నాయి. మరి ఆ దామాషా లెక్కన దక్షిణాదికి ఆర్థిక సాయం అందుతుందా? ఈ విషయాన్ని బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించడం లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు దేశ సంపదను దోచిపెడుతుంటే దక్షిణాది బీజేపీ నాయకులు ఎందుకు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు?

# 'పాట్నా' నుంచి దేశం ఏం ఆశిస్తోంది?

కేంద్రంలో బిజెపి ని ఓడించడమే అంతిమ లక్ష్యంగా వుండాలి. అందుకు...రాష్ట్ర ప్రాతిపదికన వీలైనంత వరకు బిజెపి వ్యతిరేక ఓట్లను ఏకం చేయడంపై దృష్టి పెట్టాలి. బీహార్, తమిళనాడులో మాదిరిగా బిజెపి వ్యతిరేక ఓట్లను పోగు చేసేందుకు కృషి చేయాలి. క్లుప్తంగా చెప్పాలంటే, స్పష్టమైన ప్రత్యామ్నాయ విధానంతో జాతీయ సమస్యలపై ఏకాభిప్రాయాన్ని పెంపొందించుకుంటూ గరిష్టంగా బిజెపి వ్యతిరేక ఓట్లను సంపాదించడం, రాష్ట్రాలలో బిజెపికి వ్యతిరేకంగా సాధ్యమైనంత ఎక్కువ సంఘటిత ఆందోళన, పోరాటాన్ని నిర్మించడం ప్రతిపక్ష వ్యూహంగా వుండాలి. అందుకు తోడ్పడే చర్చలు, నిర్ణయాలు పాట్నా సమావేశం నుండి వస్తాయని ఆశించవచ్చు. జూన్ 23న బీహార్ రాజధాని పాట్నాలో విపక్షాల సమావేశం జరగనుంది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల నాటికి భిన్నంగా ఇప్పుడు విపక్షాలలో సామరస్యం, ఐక్యత కనిపిస్తోంది. మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలన, దాని ప్రజా వ్యతిరేక విధానాలే ప్రతిపక్షాలలో ఇంతటి సామరస్యాన్ని సృష్టించాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజల దైనందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా, తాత్కాలిక రాజకీయ లబ్ధి కోసం మోడీ ప్రభుత్వం మతం పేరున ప్రజల మధ్య చిచ్చుపెట్టి వారిలో అభద్రతాభావం, గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్రలలో మతపరమైన అల్లర్లు పునరావృతం అవుతుండగా మణిపూర్‌లో రెండు నెలలగా కొనసాగుతున్న మతపరమైన హింస దీనినే రుజువు చేస్తున్నాయి. జమ్మూకాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన విధించి ఐదేళ్లు పూర్తయింది. జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అరికట్టామని చెబుతున్నా అక్కడ ఎన్నికలు జరిగే సూచనలు కనిపించడం లేదు. బిజెపి పాలన ఇలాగే కొనసాగిన పక్షంలో దేశం ముక్కచెక్కలు అవుతుందన్న భయం బలంగా ఉంది. ఈ స్థితిలోనే ప్రతిపక్ష పార్టీల సమావేశం పాట్నాలో జరుగుతున్నది. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్నారు. సిపిఎం, సిపిఐ ప్రధాన కార్యదర్శులు, కాంగ్రెస్ అధ్యక్షుడు, నలుగురు ముఖ్యమంత్రులు, శరద్ పవార్ వంటి విపక్షాల సీనియర్ నేతలందరూ ఈ సమావేశానికి హాజరుకానున్నారు. బిజెపి




కి వ్యతిరేకంగా బలమైన లౌకిక ప్రజాస్వామ్య కూటమి ఉన్న రాష్ట్రం బీహార్. ఆర్‌జెడి నేతృత్వంలోని మహాకూటమి ఇక్కడ అధికారంలో ఉంది. లాలూ ప్రసాద్ ఆర్‌జెడి, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలోని జెడి(యు) చేతులు కలపడంతో రాష్ట్రంలో బిజెపి అధికారాన్ని కోల్పోయింది. ఈ కూటమితో సిపిఎం, సిపిఐ అవగాహన కుదుర్చుకున్నాయి. బీహార్‌పై ఎప్పుడూ సామ్యవాద, వామపక్ష రాజకీయాల ప్రభావం వుండనే వుంటుంది. 1990 అక్టోబర్‌లో అద్వానీ రథ యాత్రను బీహార్ లోని సమస్తిపూర్‌లో లాలూ ప్రసాద్ యాదవ్ అడ్డుకున్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జయప్రకాష్ నారాయణ్ చేపట్టిన ఉద్యమానికి బీహారే వేదికైంది. అందువల్ల మోడీ నేతృత్వంలోని హిందుత్వ శక్తులను ఎదుర్కొనేందుకుగాను ప్రతిపక్షాలు రాజకీయ ఉద్యమాన్ని ప్రారంభించడానికి పాట్నా సరైన వేదిక అనడంలో ఎలాంటి సందేహం లేదు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని పరిరక్షించేందుకు ప్రతిపక్షాలు తమ రాజకీయ ఎత్తుగడలకు పాట్నాలో శ్రీకారం చుట్టనున్నాయి. విపక్షాల ఐక్యతకు సంబంధించి మూడు ప్రధాన అవగాహనలు ఉన్నాయి. అన్ని విపక్షాలను ఒకే వేదిక పైకి చేర్చి జాతీయ ప్రతిపక్ష కూటమిగా ఎదగవచ్చన్నది చాలా తేలికైన ఆలోచన. మరో ఆలోచన ఏదైనా ఒక రాజకీయ పార్టీ అధినేత నేతృత్వంలో ప్రతిపక్ష కూటమిని ఏర్పాటు చేయడం. మూడో ఆలోచన జాతీయమైనా, ప్రాంతీయమైనా ప్రతి రాష్ట్రంలో ప్రధానమైన బిజెపి వ్యతిరేక పార్టీ నాయకత్వంలో ఐక్యత.ఇవన్నీ భారతీయ వాస్తవికతకు దూరంగా ఉన్న భావనలని చెప్పవచ్చు. విపక్షాలన్నింటినీ కలుపుకొని జాతీయ స్థాయిలో కూటమి లేదా ఫ్రంట్ ఏర్పాటు చేయడం కష్టం. అటువంటి కూటమి లేదా ఫ్రంట్ ఏర్పాటు ద్వారానే జాతీయ స్థాయిలో బిజెపిని ఓడించగలమన్న భావనకు భారత రాజకీయ వాస్తవికతకు లంకె కుదరదు. ఎన్నికల తర్వాత నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ఏర్పడి ప్రధానమంత్రి అభ్యర్థిని ఎంపిక చేసుకున్నారు. కనీస ఉమ్మడి కార్యక్రమం కూడా ఎన్నికల తర్వాత రూపొందించబడుతుంది. కాబట్టి ఎన్నికలకు ముందే నాయకుడిని, ఫ్రంట్‌ను ఎంచుకోవాలనే వాదన భారత రాజకీయ వాస్తవికతకు సరిపోదు.జాతీయ ప్రాముఖ్యత కలిగిన రాజకీయ అంశాలపై ప్రతిపక్షాల ఐక్యత ముఖ్యం. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పార్లమెంటరీ వ్యవస్థ, ఫెడరలిజంపై మోడీ ప్రభుత్వం, దానికి నాయకత్వం వహిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి దాడి చేస్తున్నాయి. ఇటువంటి కీలకమైన అంశాలపై ప్రతిపక్షం ఐక్యంగా నడుస్తుందా అన్నది ప్రశ్న. అదానీ వ్యవహారంపై జెపిసి విచారణ జరిపించాలని 18 రాజకీయ పార్టీలు రాసిన లేఖ అది సాధ్యమేనని రుజువు చేసింది. దీంతో పాటు ఇ.డి, సిబిఐ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుని ప్రతిపక్షాలను వేధించడానికి వ్యతిరేకంగా మెజారిటీ ప్రతిపక్షాలు ఏకమయ్యాయి. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేసినప్పుడూ ప్రతిపక్షాలు ఐక్యంగా నిరసన తెలిపాయి. ఆ తర్వాత తమిళనాడు మంత్రి వి.సెంథిల్ బాలాజీని ఇ.డి అరెస్టు చేసింది. ఢిల్లీ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులకు జైలుశిక్ష పడింది. అయితే, మధ్యప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న భారీ రేషన్ కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ఏ కేంద్ర ఏజెన్సీ కూడా సిద్ధంగా లేదు. అదానీ విషయంలోనూ అలాగే ఉంది. నియామకాలు, బదిలీల విషయంలో ఢిల్లీ లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికే తుది అధికారం ఉంటుందన్న సుప్రీంకోర్టు తీర్పును అతిక్రమిస్తూ కేంద్రం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఢిల్లీ పోలీసులు చట్టపరమైన తమ విధులను విస్మరించి మహిళా రెజ్లర్లను వేధించిన బిజెపి ఎం.పి, భారత రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వత్తాసు పలుకుతున్నారు. సత్యపాల్ మాలిక్ వెల్లడించిన సంచలనాత్మక విషయాలపైగాని అదానీ కుంభకోణంపైగానీ మణిపూర్‌లో మత మారణహోమంపైగానీ ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇటువంటి రాజకీయ సమస్యలకు ప్రత్యామ్నాయాన్ని చూపడంతో పాటు...ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజాన్ని పరిరక్షించేందుకు ప్రతిపక్షాలు ముందుకు రావాలి. మరో మాటలో చెప్పాలంటే, ప్రజా సమస్యలపై ఉమ్మడి ప్రచారం, ఆందోళనలను ముమ్మరం చేయాలి. కొన్ని రాష్ట్రాల్లో సంఘటిత ప్రచారానికి, పోరాటానికి అడ్డంకులు ఎదురుకావచ్చు. అలాంటిచోట సంబంధిత పార్టీలు ఈ ప్రచారాన్ని చేపట్టి తమదైన రీతిలో పోరాటం చేయడం మంచిది. అయితే
కేంద్రంలో బిజెపి ని ఓడించడమే అంతిమ లక్ష్యంగా వుండాలి. అందుకు...రాష్ట్ర ప్రాతిపదికన వీలైనంత వరకు బిజెపి వ్యతిరేక ఓట్లను ఏకం చేయడంపై దృష్టి పెట్టాలి. బీహార్, తమిళనాడులో మాదిరిగా బిజెపి వ్యతిరేక ఓట్లను పోగు చేసేందుకు కృషి చేయాలి. క్లుప్తంగా చెప్పాలంటే, స్పష్టమైన ప్రత్యామ్నాయ విధానంతో జాతీయ సమస్యలపై ఏకాభిప్రాయాన్ని పెంపొందించుకుంటూ గరిష్టంగా బిజెపి వ్యతిరేక ఓట్లను సంపాదించడం, రాష్ట్రాలలో బిజెపికి వ్యతిరేకంగా సాధ్యమైనంత ఎక్కువ సంఘటిత ఆందోళన, పోరాటాన్ని నిర్మించడం ప్రతిపక్ష వ్యూహంగా వుండాలి. అందుకు తోడ్పడే చర్చలు, నిర్ణయాలు పాట్నా సమావేశం నుండి వస్తాయని ఆశించవచ్చు.

# ఫలించనున్న గిరిజనుల కల

గిరిజనుల దశాబ్దాల కల నెరవేరబోతున్నది. వివాదాల్లో ఉన్న పోడు భూముల సమస్య పరిష్కారానికి రంగం సిద్ధమైంది. ఈ నెలలోనే పట్టాలు పంపిణీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అటవీ, గిరిజన, రెవెన్యూశాఖల సమన్వయంతో చేసిన కసరత్తు దాదాపుగా పూర్తికావచ్చింది. పోడు భూముల పట్టాల పంపిణీ దస్త్రంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం చేసిన విషయం తెలిసిందే.పోడు భూములకు పట్టాలిచ్చే విషయమై రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా ల్లోని 295 మండలాలు, 2,845 గ్రామ పంచాయతీల పరిధిలో అటవీ హక్కుల కమిటీలు క్షేత్రస్థాయిలో నెలలపాటు కసరత్తు చేశాయి. 12,49, 296 ఎకరాలకు 4,14,353 క్లెయిమ్స్‌ను ఈ ఫారెస్ట్ కమిటీలు వివిధ స్థాయిల్లో పరిశీలించా యి. 4,05,601 ఎకరాలకు సంబంధించి 1,50,012 మంది లబ్ధిదారులు పోడు పట్టాలకు అర్హత కలిగి ఉన్నారని తేల్చారు. ఇప్పటికే పట్టా ల పంపిణీపై గిరిజన, అటవీ, రెవెన్యూ శాఖల అధికారుల సంతకంతో పాటు, లబ్ధిదారుడి ఫొటో ఉండేలా పట్టాదారు పాస్‌బుక్‌లు సిద్ధమయ్యాయి.భవిష్యత్తులో అటవీ భూమి ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాక్రాంతం కాకుండా పాలిగాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలుంటాయని ప్రభుత్వం హెచ్చరించింది. పంపిణీ చేసిన తర్వాత భవిష్యత్తులో ఇరుగుపొరుగు వారితో భూ హద్దు వివాదాలు తలెత్తకుండా ఉండటం కోసం ప్రభుత్వం ఈ టెక్నాలజీని వినియోగించినట్టు అధికార యంత్రాంగం తెలిపింది.భూ సర్వే నెంబర్, పంపిణీ చేసే భూమి విస్తీ ర్ణం, ఆ భూమి ఏ అక్షాంశ, రేఖాంశాల మధ్య ఉన్నది? సంబంధిత భూ హద్దులేవి? వంటి అంశాలను గూగుల్ మ్యాపింగ్ వివరాలతో పాటు హోలోగ్రామ్‌ను పోడు పట్టాలలో పొందుపరుస్తున్నారు. పంపిణీ విషయంలో కలెక్టర్లకు ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పోడు భూములకు కూడా భవిష్యత్తులో రైతుబంధు పథకం వర్తింపజేస్తామని కూడా ముఖ్యమంత్రి తెలిపారు.గిరిజనులు అడవిని కొంతమేర నరికి జొన్న, సజ్జలు వంటి చిరుధాన్యాలూ, ఇతర కూరగాయలు పండిస్తారు. ఇవే వారి ప్రధాన జీవనాధా రం. నాగలిని ఉపయోగించకుండా కేవలం ఒక చిన్న గొడ్డలి సహాయంతో అడవిని కొట్టి సాగుచేసే ఈ పద్ధతిని 'పోడు' అంటారు. అడవుల్లోని కొం డవాలుల్లో చిన్న చిన్న చెట్లను, పొదలను నరికి చేసుకునే ఈ వ్యవసాయాన్నే 'పోడు వ్యవసాయం'గా పిలుస్తారు. ఇలాంటి పోడు భూముల్లో వ్యవసాయం చేసుకొనే కుటుంబాలు తెలంగాణ రాష్ట్రంలో లక్షల్లో ఉన్నాయి. అయితే ఈ భూములపై వారికి ఎలాంటి హక్కులేదు. అవన్నీ ప్రభుత్వభూములే. బ్రిటిష్ ప్రభుత్వం 'ప్రభుత్వ ఏజెం ట్' (కలెక్టర్ల) అధీనంలో పరిపాలన సాగించడం వల్ల ఈ ప్రాంతాలను 'ఏజెన్సీ ప్రాంతాలు' అనేవారు. వీటిపై హక్కులు కల్పించాలని గిరిజనులు చాలా ఏండ్లుగా పోరాటం సాగిస్తున్నారు.రంప పోరాటాల తర్వాత గిరిజన ముఠాదార్లతో ఒప్పందాలు కుదిరాయి. వారికి ముఠా నిర్వహణ ఇస్తూనే ప్రతి విషయంలో ఆంక్షలు విధించడం బ్రిటిష్ హయాంలో జరిగింది. తర్వా త నిజాం ప్రభుత్వం కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. భూ పంపకం చాలా ముఖ్యమైన కార్యక్రమం. కానీ భూ నిర్ధారణ 1988 వరకు చేపట్టలేదు. అటవీ చట్టాల అమలులో మాత్రం ఏ విధమైన మార్పులు చేయలేదు. బ్రిటిష్ పాలనలో అమల్లో ఉన్న 1917 భూమి బదలాయింపు చట్టానికి బదులు 1959లో మరో చట్టం వచ్చింది. దీన్ని 1963 నుంచి తెలంగాణలోనూ వర్తింపజేయడంతో మొత్తం రాష్ట్రమంతా ఒకే చట్టం వచ్చింది. అయితే చట్టంలో లోపాల కంటే అమలులో అలసత్వమే ఎక్కువ. కొన్నిసార్లు గిరిజనులకు నోటీసులు ఇవ్వకుండా, వారి భూమి హక్కు పత్రాలను సరిగా పరిశీలించకపోవడం వల్ల గిరిజనులు భూమిని కోల్పోయారు. అటవీ భూములుగా ప్రకటించే ముందు వాస్తవాలను పట్టించుకోకపోవడం వల్ల ఎన్నో పురాతన గిరిజన గ్రామాలు, తరతరాలుగా వ్యవసాయంలో ఉన్న గిరిజన భూములు అడవుల్లో కలిసిపోయాయి. సంప్రదాయకంగా సామాజిక, వ్యక్తిగత హక్కులు కలిగిన గిరిజన రైతులు అడవిలో 'చొరబాటుదారులు'గా పరిగణించబడ్డారు. దీంతో భూమి రికార్డులు తప్పుల తడకగా అస్తవ్యస్తంగా మారాయిఏండ్ల తరబడి పోడు భూముల రగడ రగులుతున్నది. అటవీ అధికారులకు, ఆదివాసీ బిడ్డలకు మధ్య నిత్యం పోరు నడుస్తున్నది. ఇటీవల ఈ పోడు గొడవల్లోనే ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుత్తికోయల దాడి లో ఏకంగా ప్రాణాలే కోల్పోయారు. తాము సాగు చేస్తున్న పోడు భూముల్లోకి ఫారెస్ట్ ఆఫీస ర్లు చొరబడుతున్నారని, తమ పంటలను నాశ నం చేస్తున్నారని గిరిజన బిడ్డలు గగ్గోలు పెడుతున్నారు. అటవీశాఖ భూముల్లోని చెట్లను నరుకు తూ, అటవీ సంపదను నాశనం చేస్తూ, భూములను ఆక్రమించుకుంటున్నారని, ఫారెస్ట్ ఆఫీసర్లు అంటున్నారు. ఇలా ఎడతెగని రచ్చ జరుగుతున్న ది. ఇద్దరి వాదన సరైనదే, అసలు పరిష్కారం పోడు భూముల పట్టాల పంపిణీనే. ఈ సమస్యకు పుల్‌స్టాప్ పెట్ట డం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని కార్యాచరణను చేపట్టారు. పోడు భూముల పట్టాల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభు త్వం జీవో 140 జారీ చేసింది. భవిష్యత్తులో ప్రతీ గిరిజనుడికి న్యాయం జరిగేలా, అటవీ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. గిరిజనుల వివరాలు నమోదు చేసి పంచాయతీ కార్యదర్శికి తెలియజేయాలని ప్రభుత్వం కోరింది. అడవుల నడిమధ్యలో సాగవుతున్న పోడు వ్యవసాయాన్ని తరలించి, అడవి అంచున భూమిని కేటాయించి ఆ భూములకు పట్టాలిచ్చి, వ్యవసాయానికి నీటి వసతి, కరెంటు సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. దీనివల్ల అడవులు నరికివేత కూడా నివారించబడుతుంది.అడవి బిడ్డలకు అడవుల మీద ప్రేమ ఉంటుంది. వారి జీవన సంస్కృతి అడవులతో ముడిపడి ఉంటుంది. వారు అడవులను ప్రాణంగా చూసుకుంటారు.

## ఏఐసీసీ సెక్రటరీ అలీ ఖాన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) : గాంధీభవన్లో ఏర్పాటు చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల పరిచయ వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ సెక్రెటరీ మన్సూర్ అలీ ఖాన్ పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎలా కృషి చేయాలో మన్సూర్ అలీ ఖాన్ కాంగ్రెస్ శ్రేణులకు దశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని అలాగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, హాత్ సే హాత్ జోడో కార్యక్రమం లాంటి కార్యక్రమాలు మరియు రాజీవ్ గాంధీ క్విజ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉధృతంగా చేపడుతున్నామని తెలియజేశారు. అనంతరం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఏఐసిసి సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మన్సూర్ అలీ ఖాన్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు.

## రంగారెడ్డి జిల్లా నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ చైర్మన్ గా చంద్రశేఖర్ గౌడ్ నియామకం



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):ప్రజలందరికి వినియోగదారుల హక్కుల గురించి అవగాహనా కల్పించడమే నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ లక్ష్యం అన్నారు ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమీషన్ ఫౌండర్, చైర్మన్ సాయి రమేష్ గౌడ్. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 26 రాష్ట్రాలలో తమ కమీషన్ కమిటీలు పనిచేస్తున్నాయని,రంగారెడ్డి జిల్లా కన్స్యూమర్ రైట్స్ కమీషన్ చైర్మన్ గా చంద్రశేఖర్ గౌడ్ ని నియమించి ఆయనకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు నేషనల్ చైర్మన్ రామానుజ స్వామి, సౌత్ ఇండియా చైర్మన్ ఉషారాణి పలువురు కమీషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



మంచిర్యాల టౌన్, జూన్ 23, ప్రజాపాలన: పదవ తరగతిలో సి.సి.సి. సింగరేణి పాఠశాల 2022-23 విద్యా సంవత్సరంలో పరీక్షలలో ఉత్తీర్ణులై అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను సింగరేణి పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో యామిని వంశీ రాము రోహిత్ లను ప్రోత్సహిస్తూ ప్రశంసా పత్రం నగదు పురస్కారం తో ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాఠశాల బోధన-బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రస్తుత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోతున్న పల్లె ప్రకృతి వనంలోని మొక్కలు



శంకరపట్నం జూన్ 23 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారంలో భాగంగా నెలకొల్పిన పల్లె ప్రకృతి వనంలోని మొక్కలు ఆదరణకి నోచుకోక సగానికి పైగా మొక్కలు ఎండిపోయాయి. మొక్కలకు నీటిని పోసి పల్లె ప్రకృతి వనాన్ని సంరక్షించే నాథుడే కరువయ్యాడు. ప్రభుత్వం ఎన్నో లక్షల రూపాయలను వెచ్చించి గ్రామంలో మొక్కలు నాటిస్తే గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోకపోవడం వలన వలన మొక్కలు ఎండిపోతున్నాయి. వెంటనే ఉన్నతాధికారులు కలగజేసుకొని పల్లె ప్రకృతి వనంలోని మొక్కలను సంరక్షించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి: మల్ రెడ్డి రంగారెడ్డి




ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 23 ప్రజాపాలన ప్రతినిధి: గురునాననక్ఇంజినీరింగ్ కళాశాల లో యూనివర్సిటీ పేరుతో మోసపోయిన విద్యార్థుల తల్లి తండ్రులును కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల 4000 మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది రని ఆయన అన్నారు. ఎలాంటి అనుమతులు రాకుండానే యూనివర్సిటీ పేరుతో అడ్మిషన్లు తీసుకొని 4000 మంది విద్యార్థుల దగ్గర 100 కోట్ల రూపాయలు వసూలు చేసింది అన్నారు. ఇప్పుడు అనుమతి లేదంటూ గురునానక్ కాలేజ్ యాజమాన్యం చేతులెత్తేసింది. వందల మంది విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు బల్మూర్ వెంకట్ గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శిస్తే ప్రైవేట్ గుండాలతో ఎన్ ఎస్ యు ఐ నాయకుల పైన దాడులు జరిపించారు. కళాశాల యాజమాన్యం అనుమతులు రావు అని తెలిసి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి చావు కబురు చల్లగా చెప్పిసారు. దీంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమకు న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించలేదని కళాశాల ముందు బైఠాయించారు. గురునానక్ కాలేజ్ యాజమాన్యం యూనివర్సిటీ పేరుతో చేసిన మోసం వల్ల విద్యార్థులు ఏడాది విద్యా సంవత్సరం కోల్పోయారు ఇది దుర్మార్గమైన చర్యా గురునానక్ కళాశాలలో అక్రమ కట్టడాలకు ఎలాంటి అనుమతులు లేవు మున్సిపాలిటీ నుంచి అసెస్మెంట్ లేదు టాక్సీ లేవు. గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల 4000 మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుంది. ఎలాంటి అనుమతులు రాకుండానే యూనివర్సిటీ పేరుతో అడ్మిషన్లు తీసుకొని 4000 మంది విద్యార్థుల దగ్గర 100 కోట్ల రూపాయలు వసూలు చేసింది. ఇప్పుడు అనుమతి లేదంటూ గురునానక్ కాలేజ్ యాజమాన్యం చేతులెత్తేసింది. వందల మంది విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు బల్మూర్ వెంకట్ గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శిస్తే ప్రైవేట్ గుండాలతో బౌన్సర్లతో ఎన్ ఎస్ యు ఐ నాయకుల పైన దాడులు జరిపించారు. విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి వచ్చిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ని అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. గురునానక్ కాలేజ్ యాజమాన్యం యూనివర్సిటీ పేరుతో విద్యార్థులకు చేస్తున్న మోసాన్ని గ్రహించి 45 రోజులకు ముందే పోలీస్ స్టేషన్లో గురునానక్ కాలేజ్ యాజమాన్యంపై ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు కనీసం ఎఫ్. ఐ .ఆర్ కూడా నమోదు చేయలేదు అన్నారు. కళాశాల యాజమాన్యం అనుమతులు రావు అని తెలిసి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి చావు కబురు చల్లగా చెప్పింది అన్నారు. దీంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తమకు న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించలేదని కళాశాల ముందు బైఠాయిస్తే వారిని కూడా అరెస్టు చేశారన్నారు. గురునానక్ కాలేజ్ యాజమాన్యం యూనివర్సిటీ పేరుతో చేసిన మోసం వల్ల విద్యార్థులు ఏడాది విద్యా సంవత్సరం కోల్పోయారు. ఇది దుర్మార్గమైన చర్యా అన్నారు. నిన్న జరిగిన తోపులాట లో అధిబట్ల సి ఐ గారు కూడా గాయపడ్డారు అంతే కాకుండా ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు నంద కిషోర్ కు కూడా పోలీసులు చేసిన లాఠీ ఛార్జ్ వల్ల తీవ్ర గాయాలయ్యాయి అతను నగరం లోని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు అన్నారు. గురునానక్ కళాశాలలో అక్రమ కట్టడాలకు ఎలాంటి అనుమతులు లేవు మున్సిపాలిటీ నుంచి అసెస్మెంట్ లేదు టాక్సీలు చెల్లించరు అన్నారు. గురునానక్ యూనివర్సిటీలో ఇంత పెద్ద ఎత్తున పెద్ద మొత్తంలో అక్రమ కట్టడాలు జరిగిన విద్యార్థులను యూనివర్సిటీ పేరుతో మోసాలు చేసిన స్థానిక ఎమ్మెల్యే కు ఉలుకు పలుకు లేదన్నారు. గురు నానక్ కాలేజ్ యాజమాన్యం చేసే అక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే వాటా ఎంతో చెప్పాలన్నారు. వేల మంది విద్యార్థులు జీవితాలు నాశనమవుతుంటే స్థానిక ఎమ్మెల్యే గురునాననక్ కాలేజ్ వాళ్లు వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి కావాలి కుక్క లాగా మిగిలి పోయారు అన్నారు. వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న గురునానక్ సంస్థల యజమాన్యాన్ని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి బ్రాండ్ అంబాసిడర్ గా ఎలా గుర్తిస్తారని స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించారు. గురునానక్ కాలేజీలో ఆరు నెలలకు ఒకనాడు కేటీఆర్ గారు పర్యటిస్తారు యూనివర్సిటీ పేరుతో కాలేజ్ యాజమాన్యం చేసే మోసంలో కేటీఆర్ గారి వాటా ఎంతో నిగ్గు తేల్చాలన్నారు. ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుండి 2లక్షలు10 వెలు ఫీజు మరియు లక్ష 10 వేలు రూపాయలు హాస్టల్ ఫీజు కట్టించుకొని వాళ్ళకురశీధులు కూడా ఇవ్వట్లేదు అన్నారు. విద్యాశాఖ ఈ విషయంపై ఎందుకు స్పందిచట్లేదుఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి స్పందించి యాజమాన్యంపై ఛీటింగ్ కేసులు పెట్టాలి అన్నారు. వారం రోజుల్లోపు విద్యార్థులకు న్యాయం చేయకపోతే కాలేజ్ గేట్లు ముందు టెంట్ వేసుకొని కూర్చుంటాను విద్యార్థులు వారి కుటుంబాలకు అండగా ఉంటానని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

**ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ..**

విద్యార్థుల పక్షాన తల్లితండ్రుల పక్షాన ఎన్ ఎస్ యు ఐ ముందుంటామంటూ. గురునాననక్ యాజమాన్యం కు కేటీఆర్ అండగా వున్నారు. విద్యాశాఖామంత్రి అండగా వుంది అన్న అంశతో గవర్నర్ ఆమోదం పొందకుండా నే నడిపిస్తున్నారు. స్వయన నా ఇంట్లో నా మేనకోడలు ఈ కాలేజ్ లో చదువుతుంది60రోజుల నుంచి ఎంత ప్రశ్నించిన కాలేజ్ యాజమాన్యాన్ని అరెస్ట్ చేయలేదు. పర్మిషన్ రాదు అని అనురాగ్ యూనివర్సిటీ కి తీసుకెళ్లారు వారు ఒప్పుకోకపోవడంతో మళ్ళీ వెనుతిరి వెళ్లిపోయారు. ఇప్పటికీ సంవత్సరం వృధా అయ్యింది.. విద్యార్థులు ఆవేదనకు లోనవుతారు.. అని నేను ఎంపీ రేవంతన్న ఆదేశంతో నేను ప్రశ్నించ దానికి వస్తే నన్ను అరెస్ట్ చేశారు.. రాత్రి 12 గంటలకి పోలీస్ స్టేషన్ లో లైట్స్ ఆఫ్ చేసి ఒక్కొకరిని ఒక్కో స్టేషన్ లో బంధించారు.. ఇప్పటి కైనా విద్యాశాఖ మంత్రి స్పందించాలియాజమాన్యం పై 420 కేసు పెట్టాలి. ఈ కార్యక్రమంలో ఈసీ శేఖర్ మామ, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల నందు కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకాల దాసు, మండల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, పంది యాదయ్య, బద్దుల మహేందర్, యాచారం మండల అధ్యక్షుడు మస్కు నరసింహ చెన్నారెడ్డిగూడెం మాజీ సర్పంచ్ జంగయ్య, బుగ్గ రాములు, మహేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం



మంచిర్యాల టౌన్, జూన్ 23, ప్రజాపాలన : జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా జిల్లా అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ రావు వివిధ మండలాల ప్రతినిధులు శుక్రవారం అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలలో పుస్తకాలు అమ్ముతున్నారని జిల్లాలోని కొంతమంది విద్యార్థి సంఘ నాయకులు కొన్ని పాఠశాలల పై మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని అధికారులు పాఠశాల యాజమాన్యాలకు ఫోన్ చేసి పుస్తకాలు అమ్మితే పాఠశాల సీజ్ చేస్తామని అంటున్నారని వాపోయారు. కేవలం తల్లిదండ్రుల యొక్క సౌకర్యార్థం మాత్రమే పుస్తకాలని పాఠశాలలో విక్రయించడం జరుగుతుందని దీనిలో ఎటువంటి లాభాపేక్ష లేదని పుస్తకాలను కూడా ఎం ఆర్ పి ధరలకు మాత్రమే అమ్మడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో పుస్తకాలు అమ్ముకోవచ్చని ఎం ఆర్ పి ధరల ప్రకారమే అమ్మాలని విద్యాశాఖ అధికారులు ఈ విషయంలో ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయరాదని హై కోర్ట్ తీర్పు 2015 లో వెలువడిందని గుర్తు చేశారు. పలు సమస్య ల పై జిల్లా విద్యా అధికారి తగు చర్య లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర్ల సిద్దయ్య కస్తూరి పద్మ చరణ్ మంచిర్యాల పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ పాష మందమర్రి మండల అధ్యక్షులు పోలు శ్రీనివాస్ బెల్లంపల్లి మండల అధ్యక్షులు రాజలింగు ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి కోశాధికారి శేషు కుమార్ నస్పూర్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి జిల్లా నాయకులు మద్దెర్ల శ్రీనివాస్ కొమ్ము దుర్గాప్రసాద్ పెంచాల శ్రీధర్ మోహన్ వర్మ శేఖర్ వసీం తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కీ ఘనమైన నివాళి



చేవెళ్ల జూన్ 23,(ప్రజాపాలన):జాతీయ సమగ్రత, దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీసే నాటి నెహ్రూ విధానాలను శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మొట్టమొదటిగా తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తి అని బీజేవైఎం నాయకులు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆత్మబలిదాన్ దివస్ సందర్భంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి బీజేవైఎం చేవెళ్ల టౌన్ అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి మాట్లాడుతూ అఖండ భారతావనిలో ఒకే జెండా, ఒకే రాజ్యాంగం, ఒకే నినాదం ఉండాలని గట్టిగా చెప్పిన గొప్ప మహనీయుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ప్రత్యేక సంస్థానంగా ఉన్న జమ్మూ కాశ్మీర్ వెళ్లాలంటే నాడు ఫర్మిషన్, 370 ఆర్టికల్ విధానాన్ని వ్యతిరేకించి రద్దు అయ్యేందుకు పోరాడి అక్కడే శ్యామ్ జీ, ఆత్మబలిదానమైయ్యారని గుర్తు చేశారు. ఆయన ప్రాణత్యాగం వృధాకాకుండా దేశ ప్రజల అభీష్టం మేరకు ప్రధాని నరేంద్రమోడీ గారు 370 ఆర్టికల్ రద్దు చేశారని కొనియాడారు. దేశం మొత్తం ఒక్కటే భారత రాజ్యాంగం అమలు చేస్తున్న ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు అదెల్లా శ్రీనివాస్, కుంచం శ్రీనివాస్,వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు శరవలింగం, కృష్ణ గౌడ్ బిజెపి నాయకులు కృష్ణారెడ్డి, చాకలి శ్రీనివాస్,రవీందర్బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణ,బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు చేగూరి ప్రవీణ్ రెడ్డి, కృష్ణమోహన్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్,మధుకర్ రెడ్డి, బీజేవైఎం నాయకులు జై సింహా రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, వడ్డే గణేష్, విష్ణు, రంజిత్, హరి శంకర్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

సైదాపూర్ /ప్రజా పాలన : సైదాపూర్ మండలంలోని రాములపల్లి గ్రామములో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో నరేంద్ర మోడీ గారు ప్రధాన మంత్రి గా 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ 9 సంవత్సరాల్లో వారు సాధించిన ప్రగతిని, మరియు అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించుకుంటు ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,, ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల ఉపాధ్యక్షులు మునిగంటి సంతోష్, అనుమాండ్ల గోపాల్ రెడ్డి,ఇరుమాండ్ల జెపాల్ రెడ్డి,ఇరుమండ్ల దేవేందర్ రెడ్డి, అనుమండ్ల మల్లారెడ్డి, పూదరి తిరుపతి , ఓజ్జే రాజు,దండ రామ్ రెడ్డి మాడెపు రాహుల్ , పూదరి రవి కి తలగంప మల్లేష్, గరిగే చంద్రయ్య, రాజమౌళి, విష్ణు, బేలిసుధాకర్, మణిదీప్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, పూదరి శ్రీకాంత్, గుజ్జిక రాజమోగిలి తదితరులు పాల్గొన్నారు.

## దామరగిద్ద కురుమ సంఘం అధ్యక్షులుగా దొడ్డి రామ్




చేవెళ్ల జూన్ 23(ప్రజాపాలన):చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామంలో కురుమ సంఘం సమావేశాన్ని నిర్వహించి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా దొడ్డి రామ్, ఉపాధ్యక్షులుగా మన్నెగూడం శ్రీశైలంను నియమించినట్లు మండల కురుమ సంఘం అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న అధ్యక్ష,ఉపాధ్యక్షులకు నియామక పత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ...కురుమ సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. తమపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మండల అధ్యక్షునికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమార్ దండు సత్తి మహేందర్ నర్సింలు వెంకటేశం గోపాల్ సత్తయ్య మల్లేష్ కుమార్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారురాలుకు రూ 2 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి నివాసంలో ఆయన చేతులమీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారురాలు విజయలక్ష్మికి రెండు లక్షల రూపాయలు మంజూరు పత్రాన్ని అందజేశారు . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనం పల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, మేకల ముత్యం రెడ్డి, వనంపల్లి గోపాల్ రెడ్డి , ఆకుల ప్రభాకర్, కాటేపల్లి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినీలు




ఇబ్రహీంపట్నం జూన్ తేది 23 ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ విద్యా సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్తినిలకు విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కు చెందిన మేఘన శ్రీవాణి లకు 4.000 రూపాయలు చెక్కు ను రూపేణా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పి ఆర్ టి యు ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు వరకాల పరమేష్,పాఠశాల జి హెచ్ఎం ఝాన్సీ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో స్వర్ణ లత,అరుణ దేవి,దమయంతి పాల్గొన్నారు.

## దీప ధూప నైవేద్యం పథకం ద్వారా నిధులు



తాండూర్ ప్రజాపాలన ప్రతినిధి : దీప ధూప నైవేద్యం పథకం ద్వారా ఆలయాల అభివృద్ధికి ప్రొసీడింగ్స్ తాండూర్ శాసనసభ్యులు పంచాంగుల రోహిత్ రెడ్డి సకులకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు ఈ సందర్భంగా ప్రభుత్వం అర్చకుల అభివృద్ధికి ఉద్యోగుల అభివృద్ధికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. దీప దీప నైవేద్యం పథకానికి ఎంపికైన అర్చకులకు ప్రోస్టింగ్స్ ఆర్డర్స్ అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్ తాండూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింలు శ్రీనివాస్ చారి హనుమాన్ దేవాలయ చైర్మన్ సంజీవరావు రమణ సమాజార్చకులు పండితులు తదితరులు పాల్గొన్నారు

## జడ్పీ హైస్కూల్ లో పౌష్టికాహారంతోనే ఆరోగ్యం అవగాహన కార్యక్రమం



మధిర జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి నందు లిపాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ నాగూర్ వలి అధ్యక్షతనలి జరిగిన సమావేశంలో పాఠశాల విద్యార్థులకు లిపౌష్టికాహారం- ఆరోగ్యంలి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి హాజరైన ఆరోగ్య పరివార్ కార్యకర్త కే జ్యోతిలి విద్యార్థులకు పౌష్టికాహారం-ఆరోగ్యం యొక్క ప్రాధాన్యత తెలుపుతూ విద్యార్థులంతా హ్యాండ్ వాష్ ను మరవద్దని కోరారు. ఎనీమియా దరిచేరకుండా ఉండటం కోసం సంపూర్ణ ఆహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లిఉపాధ్యాయులు నరసింహారావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, బాబురావు, కిషోర్, రామిరెడ్డి, యెహొషువ, కృష్ణయ్య, రాణి, చైతన్య, చిట్టిబాబులి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## బట్టి పాదయాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ



మధిర జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా భట్టి విక్రమార్కశుభాకాంక్షలు తెలియజేస్తూ మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లిచావా వేణులి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బట్టి విక్రమార్కకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోన ధని కుమార్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్ బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిఫయాజ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు లికర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్, మదార్ సాహెబ్, సందీప్ కుమార్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు లిషేక్ బాజీలి డివిజన్ కమిటీ అధ్యక్షులు లితలుపుల వెంకటేశ్వర్లు,మాగం ప్రసాద్ బోల్లెద్దు రాజేంద్ర కోట నాగరాజు, ప్రదీప్, మోదుగు బాబు, షన్ను, కరీముల్లా, నూరు మొహమ్మద్, మొహమ్మద్ రహీం, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, పుల్లూరి బాబు, ఉట్ల రాంబాబు, దోర్నాల వీరస్వామిలి మొదలగు వారు పాల్గొన్నారు

## పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### శంకర్పల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు సిపిఎం ధర్నా





చేవెళ్ల జూన్ 23(ప్రజాపాలన): చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణ కేంద్రంలో సిపిఐ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ శంకర్పల్లి మండల కార్యదర్శి ఏనుగు మల్లారెడ్డిలి మాట్లాడుతూ శంకరపల్లి పట్టణ కేంద్రంలో అనేకమంది పేదలు గత అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని వారికి ఆధార్ కార్డు,రేషన్ కార్డ్ ,ఓటు హక్కు ఉన్నప్పటికీ పాలకులు మాత్రం వారికి ఇప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని వారు పూరి గుడిసెలలో దోమల బాధకు ఈగల బాధకు బతుకుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో గుడిసెల పోరాటం ప్రారంభిస్తామని అన్నారు.చేవెళ్ల నియోజకవర్గం లో అనేక బంజారా, సికం, మిగులు భూములను అధికార పార్టీ నాయకులు బడా కార్పోరేట్లు కుమ్మక్కై కబ్జాలు చేస్తున్నారని అయినప్పటికీ జిల్లా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడంలేదని కానీ పేదవారు మాత్రం 100 గజాలలో గుడిసె వేసుకుంటే మాత్రం వెంటనే స్పందించి కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారనిమండిపడ్డారు.సిపిఎం పార్టీ అరెస్టులకు జైలకు భయపడకుండా పేదల పక్షాన పోరాటం చేస్తుందని పేదల కోసం జైలుకు వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ శంకర్పల్లి మండల నాయకులు నరసింహ సురేష్ కుమ్మరి సత్యం మహిళా నాయకురాలు పద్మ, రాధా, అయేషా బేగం సుజాత ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఇళ్ల స్థలాలకై తహసీల్దార్ కు వినతి పత్రం



బోనకల్, జూన్ 23 ప్రజా పాలన ప్రతినిధి:ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ, నిత్యం ప్రజా సమస్యలపై వార్తలు సేకరిస్తున్న అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం తహశీల్దార్ సిహెచ్ రమణ కి జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐజేయు నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, టి యు డబ్ల్యు జె ఎఫ్ రాష్ట్ర నాయకులు తేనె వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి సురభి వెంకన్నలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికే మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా కేంద్రమైన ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల కేంద్రాలలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులైన లోక్ సభ సభ్యులు నామా నాగేశ్వరరావు, శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల రాజు లను కలిసి వినతి పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రజా ప్రతినిధులు అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే మధిర డివిజన్ ప్రధాన కార్యదర్శి తమ్మారపు బ్రహ్మం, సీనియర్ పాత్రికేయులు పారా శ్రీనివాసరావు, డివిజన్ ఉపాధ్యక్షులు రేగళ్ల శ్రీనివాస్, డివిజన్ సభ్యులు యార్లగడ్డ శ్రీనివాసరావు, రేగళ్ళ శ్రీనివాసరావు,ఆకెన పవన్ లు పాల్గొన్నారు.

## స్టార్ లింక్స్ వర్సెస్ రిలయన్స్

ముంబై, జూన్ 23, :ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్, ఆసియాలో అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ పరస్పరం పోటీకి దిగనున్నారు! అత్యంత వేగంగా స్టార్ లింక్ సాటిలైట్ బ్రాడ్బ్యాండ్ను భారత్కు పరిచయం చేయాలని మస్క్ తొందరపడుతున్నాడు. అయితే రిలయన్స్ జియోను నడిపిస్తున్న అంబానీ దానిని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని తెలిసింది.ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోదీ అమెరికాలో పర్యటిస్తున్నారు. అక్కడి బిజినెస్ టైకూన్స్తో సమావేశం అవుతున్నారు. ఈ నేపథ్యంలో భారత్లో స్టార్ లింక్ సాటిలైట్ బ్రాడ్బ్యాండ్ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మస్క్ మంగళవారం ప్రకటించారు. అక్కడి గ్రామీణ ప్రాంతాలకు అత్యధిక వేగంగా ఇంటర్నెట్ అందించేందుకు ఇదెంతో ఉపయోగపడుతుందని నొక్కి చెప్పారు. అయితే లైసెన్సింగ్ ఫీజు తీసుకొని అనుమతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. దీనిని రిలయన్స్ జియో వ్యతిరేకిస్తోందని తెలిసింది. అలా చేస్తే కాంపిటీషన్ ఆరోగ్యకరంగా ఉండదని, భారత కంపెనీలు వెనకబడతాయని అంబానీ అంటున్నారు. కాబట్టి సాటిలైట్ స్పెక్ట్రమ్ను వేలం వేయాలని సూచిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఎలన్ మస్క్ స్టార్ లింక్ సేవల్ని మొదలు పెట్టారు. ఇందుకోసం ఆ దేశాలు కేవలం లైసెన్సింగ్ ఫీజును వసూలు చేశాయి. సాటిలైట్ స్పెక్ట్రమ్ సహజ వనరు అని వేలం నిర్వహిస్తే జియోగ్రాఫికల్ రిస్ట్రిక్షన్స్తో సేవల ధరలు మరింత పెరుగుతాయని మస్క్ అంటున్నారు. దాంతో విదేశీ కంపెనీల డిమాండ్లకు తలొగ్గొద్దని అంబానీ భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఏదేమైనా విదేశీ కంపెనీలు పోటీకి రాకుండా అడ్డుకోవాలని అనుకుంటున్నారు.ప్రస్తుతం రిలయన్స్ జియోకు 43.9 కోట్ల మంది టెలికాం యూజర్లు ఉన్నారు. కంపెనీ మార్కెట్ లీడర్గా ఉంది. ఇక 80 లక్షల బ్రాడ్బ్యాండ్ కనెక్షన్లతో 25 శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది. భారత సాటిలైట్ స్పెక్ట్రమ్ వేలంపై పారిశ్రామిక వర్గాల నుంచి అభిప్రాయాలు కోరగా 64 మంది స్పందించారు. 48 మంది లైసెన్సింగ్, 12 మంది వేలానికి ఓటేశారు. మిగిలిన వాళ్లు తటస్థంగా ఉన్నారని తెలిసింది. సాటిలైట్ బ్రాడ్బ్యాండ్ సేవలు అందించేందుకు స్టార్ లింక్తో పాటు అమెజాన్ వెబ్ సర్వీసెస్, వన్ వెబ్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.టెస్లా వ్యవస్థాపకుడు, సీఈఓ ఎలన్ మస్క్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన భారత ప్రధానిని ప్రశంసించారు. న్యూయార్క్లో ఆయనతో సమావేశం అయ్యాక మీడియాతో మాట్లాడారు. భారత ప్రధానికి దేశాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. దేశంలో పెట్టుబడులు పెట్టడానికి టెస్లాను రమ్మని ఆహ్వానించారని అన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో అదాలత కార్యక్రమం





మధిర జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి:విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పలు గ్రామపంచాయతీలో అదాలత కార్యక్రమంమధిర మండలంలో దత్తత గ్రామాలైన అలీనగరం, ఖమ్మంపాడు గ్రామాలలో విద్యుత్ అదాలత్ కార్యక్రమాలు నిర్వహించారు. మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినియోగదారులు విద్యుత్ పరమైన సమస్యలను తెలియపరచి పరిష్కారం పొందారు. అదేవిధంగా ఈ అదాలత్ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు తమ యొక్క కుల ధ్రువీకరణ పత్రాలను విద్యుత్ కనెక్షన్ కి అనుసంధానం చేయుటకు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మధిర రూరల్ అసిస్టెంట్ ఇంజనీర్ కే. నాగేశ్వరావు, మధిర విద్యుత్ రెవెన్యూ కార్యాలయ జే ఏ ఓ శివాని మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన రూరల్ ఎస్సై రఫీ



మధిరరూరల్ జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి: మధిర సర్కిల్ పరిధిలోని మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ గా రఫీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఈ స్టేషన్లో ఎస్హెచ్ఓ గా ఉన్న కే. శ్రీధర్ సీఐగా ప్రమోషన్ పై బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన ఎస్ఐ రఫీకి స్టేషన్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రకు సంఘీభావం తెలిపిన న్యాయవాదులు



మధిర జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి స్థానిక ఎమ్మెల్యే సెల్పీ నేత భట్టి విక్రమార్కుడు కలిసి ఆరోగ్య విషయాలని తెలుసుకొని మధిర కోర్టు భవన నిర్మాణ సమస్యల గురించి విన్నవించిన న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి జావలి రామరాజు. వీరితోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తోమాట్ నవీన్ రెడ్డి, ఫతేపురం సంగయ్య ఎన్ఆర్ఐ సైదులు ,ఉదయ్ కుమార్ ,దేవరకొండ రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేతేపల్లి మండలం ఉప్పలపాడు నుండి పాదయాత్రలో పాల్గొన్నారు.

## త్వరితగతిన బ్రిడ్జి ఏర్పాటు చేయాలి: గ్రామస్తులు



ఇబ్రహీంపట్నం జూన్ తేది 23 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీం పట్నం మండల్ పరిధిలో నీ ఉప్పరిగుడ గ్రామం నుండి సేరిగూడ వెళ్ళ దారిలో రచ కాలువ నుండి వచ్చే నీరు నేరుగా చెరువు లోకి వెల్ల ధారి ఉన్నా చాలా సంవత్సరాల నుంచి పురాతన బ్రిడ్జి కావడంతోటి బ్రిడ్జిపై వెళ్తున్న ఒక లారీ కాలువలో పడిపోవడం జరగింది. పురాతన బ్రిడ్జి ఉండడంతో ప్రమాదం జరిగిందని. స్థానికులు తెలిపారు. బ్రిడ్జి కింది భాగంలో నీళ్లు ఉండడంతో బ్రిడ్జి తడవడంతో ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. బ్రిడ్జి మర్చ కుండ దాని మీద మళ్లీ సిసి వేయడంతోటి బ్రిడ్జి కోరడ జరిగింది. వర్షాలు రావడం తోటి పటేల్ గూడెం నుంచి తిరిగి ఇబ్రహీంపట్నం రావాల్సి వస్తుందని రవాణాకు ఇప్పటికే ఆటంకాలు ఉన్నాయని ఉప్పరిగూడ గ్రామ ప్రజలు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

# కేసీఆర్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

## ఎన్నికలొస్తేనే కేసీఆర్ కు ప్రజా సంక్షేమం గుర్తుకొస్తోంది

### గోడిశాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి





సైదాపూర్/ ప్రజా పాలన :వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. పల్లె పల్లె కు ప్రవీనన్న... గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రవీణ్ రెడ్డి సైదా పూర్ మండలం గొడిశాల లో పర్యటించారు. ప్రవీణ్ రెడ్డి ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక నెరవేర్చ బోయే హామీలను ప్రజలకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు తెలిజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజా సంక్షేమం గుర్తుకొస్తోందని అన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టి పేద ప్రజలకు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. ఎన్నికలు వస్తే చాలు కొత్త కొత్త పథకాల పేర్లు చెప్పి ప్రజలను ప్రలోభాలకు గురి చేయుటే తప్ప, ఆ పథకాలను సామాన్యుడికి అందేలా అమలు చేయరని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని మాయ మాటలు చెప్పి కేసీఆర్ అధికారం లోకి వచ్చారని అన్నారు. నియామకాలు మనకు దక్కుతాయనుకొని ఆశతో ఉన్న తెలంగాణ ప్రజానీకానికి నిరాశే ఎదురైందని అన్నారు. లేక లేక నోటిఫికేష్లు వేస్తే రాత్రింబవళ్ళు చదువుకొని పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగుల జీవితాలు పేపర్ లీకేజీ లతో రోడ్డున పడ్డాయన్నారు. ధాన్యం కొనుగోలు విషయం లో తేమ పేరుతో తరుగు తీసి రైతుల పొట్ట కొడుతున్నారని, ధాన్యం విక్రయించి నెల రోజులు గడిచిన బిల్లులు పడక రైతన్న కష్టాలు పడుతున్నాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న తరహా లో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు. ఏక కాలంలో రూ. 2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తాం అని, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, సొంత స్థలంలో ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షల సాయం చేస్తామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పించన్ రూ. 5000 ఇస్తామని, అధికారం లోకి వచ్చిన మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ధరణి పోర్టల్ ను రద్దు చేస్తామని, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేల సాయం, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు రూ. 12 వేల సాయం అందిస్తామని ప్రవీణ్ రెడ్డి అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకువచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చిన సోనియా గాంధీ ఋణం తీర్చు కోవాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ లో చేరిన పలువురు యువకులు, మహిళలకు ప్రవీణ్ రెడ్డి పార్టీ కండువా ను కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి తో పాటుగా జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రాఘవులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్ట పల్లి కిష్టయ్య, మాజీ మండల అధ్యక్షులు పళ్లేని రవీందర్ రావు, మాజీ సర్పంచ్ లు పోగు రమేష్, జున్నోతుల రాజేందర్ రెడ్డి, దొంత సుధాకర్, గుండేటి నరేందర్, నాయకులు వై ఆది రెడ్డి, మేకల రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు చిట్యాల చంద్ర మౌళి, సారాబుడ్ల రాజి రెడ్డి,లంక దాసరి మల్లయ్య, అనగొని శ్రీనివాస్ గౌడ్, ఏర్రల శ్రీనివాస్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాదెండ్ల రాజ్ కుమార్, గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు కల కోటి లత, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు రాహుల్, చల్లూరి రవీందర్, బోద్దుల తిరుపతి, పల్లే తిరుపతి రెడ్డి, వీ ర మల్ల తిరుపతి రెడ్డి, కర్ణాకర్, మారు పాక తిరుపతి, గొల్లపల్లి యాదగిరి, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



మేడిపల్లి, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీకి చెందిన భాగ్య కుమార్తె మరియు కుమారుడు చంటి, కీర్తన చదువుకొనుటకు ఆర్థిక ఇబ్బందలు పడుతున్న విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అందజేసిన ట్రస్ట్ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదని ట్రస్టు ఎల్లప్పుడూ మీకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జాంగిర్, నరేష్, చాంద్ పాషా బోసాని పవన్ కుమార్ ,నరేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భట్టీని పరామర్శించిన టిడిపి నాయకులు



మధిర రూరల్ 23 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాటీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే బట్టి విక్రమార్కుని పరామర్శించినవారి పాదయాత్రకు సంఘీభావం ప్రకటించినటిటిడిపి నాయకులుప్రజా పాదయాత్రలో స్వల్ప అస్వస్థతకు గురిఅయ్యి నకిరేకల్ నియోజకవర్గం, సూర్యపేట సమీపాన కేతేపల్ల శిబిరంలో విశ్రాంతి తీసుకొంటున్న శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్ర మార్క టిటిడిపిరాష్ట్ర ఉపాధ్యక్షులుడాక్టర్ వాసిరెడ్డి రామనాథం టౌన్ టీడీపీ కన్వీనర్ మల్లాది హనుమంతరావు ఐటిడిపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వేమూరి సునీల్ కుమార్పరామర్శించారు. డాక్టర్ రామనాథం భట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని సీనియర్ వైద్యుడిగా ఆయనను ఎక్సామిన్ చేసి జ్వరం పూర్తిగా తగ్గుటకు మరో రెండు రోజులు పాదయాత్రలో విరామం అవసరం అని భట్టిగారికి, శిబిరంలో ఉన్న వారి సతీమణి శ్రీమతి నందిని మేడం , సీనియర్ కాంగ్రేస్ నాయకులు వి హెచ్ హనుమంతరావు కి మాజీమంత్రి దామోదర రెడ్డి కి సూచన చేశారు. ఓఆర్ఎస్, పండ్లరసాలు తీసుకుంటూ, కొద్ది రోజులపాటు తక్కువ దూరాన్ని నిర్దేశించుకుని పాదయాత్ర కొనసాగించాలని సూచించారు. తదుపరి కొనసాగే వారి ప్రజా పాదయాత్ర ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు జయప్రదం కావాలని టీడీపీ నాయకులు సంఘీభావం తెపారు

## గుర్తింపు లేని పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి: ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్



మంచిర్యాల టౌన్, జూన్ 23, ప్రజాపాలన : చెన్నూర్ పట్టణంలోని గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. అంతరం మండల విద్యాశాఖధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ కన్వీనర్ జుమ్మిడి గోపాల్ మాట్లాడుతూ చెన్నూర్ పట్టణంలో గుర్తింపు లేకుండా మౌలిక సదుపాయాలు లేకుండా రేకుల షెడ్ల లో కమర్షియల్ బిల్డింగ్స్ లో ఎలాంటి గ్రౌండ్ లేకుండా నడుస్తున్నటువంటి ఎస్ జి వి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చిన్న మున్ని రైస్సింగ్ సన్ న్యూ టాలెంట్ అసెసి పాఠశాల ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులు సౌకర్యాలు లేకున్నా విద్యాని వ్యాపారం చేస్తూ పాఠశాలలోనే బుక్స్ దుస్తులు విక్రయస్తూ అక్రమాలకి పాల్పడుతున్నారని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఐక్య విద్యార్థి సంఘాల నాయకులు రేగుంట క్రాంతి కుమార్ జాగిరి రాజేష్బచ్చలి ప్రవీణ్ కుమార్పురేళ్ళ నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## బట్టి పాదయాత్ర వంద రోజులు పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ



మధిర జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 100 రోజులు పూర్తయిన సందర్భంగా భట్టి విక్రమార్కశుభాకాంక్షలు తెలియజేస్తూ మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లిచావా వేణులి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బట్టి విక్రమార్కకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ లికోన ధని కుమార్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి బీసీ సెల్ అధ్యక్షుడు లిచిలువేరు బుచ్చి రామయ్యలి మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిఫయాజ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు లికర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్, మదార్ సాహెబ్, సందీప్ కుమార్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ లిషేక్ జహంగీర్లి పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు లిషేక్ బాజీలి డివిజన్ కమిటీ అధ్యక్షులు లితలుపుల వెంకటేశ్వర్లు,మాగం ప్రసాద్లి లిబోల్లెద్దు రాజేంద్రలి లికోట నాగరాజు, ప్రదీప్, మోదుగు బాబు, షన్ను, కరీముల్లా, నూరు మొహమ్మద్, మొహమ్మద్ రహీం, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, పుల్లూరి బాబు, ఉట్ల రాంబాబు, దోర్నాల వీరస్వామిలి మొదలగు వారు పాల్గొన్నారు.

## అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న: రంగా హనుమంతరావు





మధిర రూరల్ జూన్ 23 ప్రజాపాలన ప్రతినిధ మున్సిపాలిటీపరిధిలో మెయిన్ రోడ్ లోని వినాయకుని గుడి వద్ద కీర్తిశేషులు చిన్ని శ్రీనివాసరావు వారి కుమారుడు త్రినాథ్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రంగా హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగా హనుమంతరావు మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజు ,పెళ్లిరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు. పేదలకు అన్నదాన కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వినాయక దేవాలయం చైర్మన్ బాణాల శంకరాచారి, మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, కోన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు భరోసా

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహింపట్నం జూన్ తేది 23 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మొర్రి బాలరాజు రోడ్డు ప్రమాదవశాత్తు మరణించగా వారి సతీమణి మంజుల కి 2,00,000/- రూపాయల భారత రాష్ట్ర సమితి పార్టీ భీమా చెక్కును ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతీ కార్యకర్తకు, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## మోక్షిత్ ను ఆశీర్వదించిన కూచిపూడి వెంకటేశ్వర్లు..



తల్లాడ, జూన్ 23 (ప్రజా పాలన న్యూస్):ఏన్కూర్ కు చెందిన పిన్ని రవి, కావ్య దంపతుల కుమారుడు మోక్షిత్ అన్నప్రాసన వేడుక శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు హాజరై చిన్నారి మోక్షిత్ కు అక్షింతలు వేసి దీవించారు. ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఏన్కూరు ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, గోపాలపేట ఉప సర్పంచ్ చల్లగుండ్ల కృష్ణ, నాయకులు పిన్ని కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.లి

## తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



మంచిర్యాల టౌన్, జూన్ 23, ప్రజాపాలన: తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణం బెల్లంపల్లి చౌరస్తా లోని సర్కిల్ లో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ప్రతిష్టించుటకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి బెల్లంపల్లి చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలని స్థలం కేటాయించాలని పలు మార్లు జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ కు విన్నవించినప్పటికీ ఇప్పటి వరకు వారి వద్ద నుండి ఎలాంటి స్పందన రాకపోవడం దురదృష్టకరం అని అన్నారు. సబండ వర్గాలను ఏకం చేస్తూ బెల్లంపల్లి చౌరస్తాలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంచేర్ల సదానందం పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్ వర్కింగ్ ప్రెసిడెంట్ పో ట్టాల మల్లేష్ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్ కోశాధికారి సల్ల విజయ్ కుమార్ ఉపాధ్యక్షులు పెద్దపల్లి సూరన్న తదితరులు పాల్గొన్నారు.

## గంధం ఫౌండేషన్ ద్వార పారిశుద్ధ జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం



మేడిపల్లి, జూన్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ కేసీఆర్ నగర్లో నివాసముండే పరిశుద్ద జవాన్ మహేష్ గత రెండు సంవత్సరాల క్రితం మృతి చెందారు. ఆ సమయంలో మహేష్ కుటుంబాన్ని మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరావు ఓదార్చి కొంత ఆర్థిక సహయం అందించారు. గతంలో ఇచ్చినమాట ప్రకారముగా ప్రతి సంవత్సరం మహేష్ కూతురు కీర్తికి (7%ప్త్ర% క్లాస్) స్కూల్ ఫీజ్ మరియు పాఠ్య పుస్తకాలను ఇస్తున్నారు. అమ్మాయి చదువు పూర్తి అయేవరకు ఆ ఖర్చులన్నీ తామే భరిస్తామని, వారి కుటుంబానికి సహయముగా ఉంటామని గతంలో ఇచ్చిన మాటప్రకారముగానే ముందుకెళ్తున్నామని ఉప్పల్ నియొజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు తెలిపారు.

## నితిన్ లైనప్ లోకి ఆల్మోస్ట్ ఈ సినిమా.!




మన టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ హీరోగా ఇప్పుడు పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లు చేస్తున్నాడు. ఇక వీటిలో దర్శకుడు వెంకీ కుడుముల తో అయితే మళ్ళీ సరికొత్త సినిమా చేస్తుండగా దీనిపై గట్టి హైప్ కూడా ఉంది. ఇక ఈ విధంగా నితిన్ లైనప్ మరింత ఆసక్తిగా మారుతుండగా ఇప్పుడు ఆల్ మోస్ట్ అయితే ఓ ఇంట్రెస్టింగ్ సబ్జెక్టు నితిన్ కి లాక్ అయినట్టుగా తెలుస్తుంది. ప్రముఖ దర్శకుడు వేణు శ్రీరామ్ అయితే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కోసం ఎప్పుడో రెడీ చేసుకున్న "ఐకాన్" సినిమానే ఇప్పుడు నితిన్ కి దాదాపు ఖరారు చేసినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి నితిన్ కి తగ్గట్టుగా వేణు కొన్ని మార్పులు చేర్పులు అయితే చేసి రెడీ చేసాడని ఫైనల్ గా ఈ కాంబినేషన్ లో అయితే ఐకాన్ ఉండబోతుంది అని వినికిడి. మరి దీనిపై మరింత సమాచారం రావాల్సి ఉంది.

## శ్రీ విష్ణు 'సామజవరగమన' సెన్సార్ రిపోర్ట్!



చిన్న చిన్న క్యారెక్టర్ లు వేస్తూ హీరో స్థాయికి ఎదిగి కథలనే ఆధారంగా సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో శ్రీ విష్ణు. మెంటల్ మదిలో బ్రోచేవారెవరురా లాంటి సినిమాల ద్వారా మంచి సక్సెస్ తో పాటు గుర్తింపు కూడా సంపాదించాడు. ఫలితం ఎలా ఉన్నా కంటెంట్ ఉన్న కథలను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందు వరుసలో ఉంటాడు. జయాపజాయలతో సంబంధంలేకుండా ప్రేక్షకులకు కొత్త తరహా కథలను పరిచయం చేస్తుంటాడు. కెరీర్ మొదటి నుంచి శ్రీవిష్ణు విభిన్న జానర్లలో ఎక్స్ పరిమెంట్ సినిమాలను చేస్తూ ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. చివరగా శ్రీవిష్ణు అల్లూరి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న తాజా చిత్రం సామజవరగమన. పేరుకు తగ్గట్లే ఈ సినిమా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని వివాహ భోజనంబు ఫేం రామ్ అబ్బరాజు డైరెక్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే మేకర్స్ లాంచ్ చేసిన సామజవరగమన గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది. ఈ సినిమా నుంచి విడుదల అయిన పోస్టర్స్ సాంగ్స్ కు మంచి ఆదరణ దక్కింది. ఇక ఈ సినిమాను జూన్ 29వ తేదీన థియేటర్లలో గ్రాండ్ గా విడుదల చేయనున్నారు. ఇక అదే రోజున నిఖిల్ పాన్ ఇండియా మూవీ స్పై థియేటర్లకు రానుంది. ఈ సినిమాతో శ్రీవిష్ణు సినిమా పోటీ పడనుంది. తాజాగా ఈ సినిమా నుంచి సెన్సార్ అప్ డేట్ అందించారు మేకర్స్. ఈ చిత్రాన్ని వీక్షించిన సీబీఎఫ్సీ ప్యానెల్ క్లీన్ యూ సర్టిఫికెట్ ను జారీ చేసింది. అంటే ఫ్యామిలీ మొత్తం కలిసి చూొచ్చున్నమాట. ఇక ఈ మూవీలో బిగిల్ ఫేం తమిళ నటి రెబా మోనికా జాన్ ఫీ మేల్ లీడ్ రోల్ లో నటిస్తోంది. సామజవరగమనలో వెన్నెల కిశోర్ నరేశ్ శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్ టైన్ మెంట్స్ తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. చ్శూడాలి ఇక ఈ సినిమా అయినా శ్రీవిష్ణుకు కమర్షియల్ హిట్టును అందిస్తుందో లేదో.

## "దేవర" షూట్ పై లేటెస్ట్ అప్డేట్.!




గ్లోబల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం "దేవర" కోసం తెలిసిందే. మరి ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ గ్రాండ్ సక్సెస్ తర్వాత వస్తున్నా సినిమా ఇది కావడంతో ఈ భారీ సినిమాపై ఎనలేని హైప్ నెలకొంది. ఇక ఈ సినిమా షూటింగ్ అయితే పక్కా ప్లానింగ్ ప్రకారం నాన్ స్టాప్ గా జరుగుతూ ఉండగా గత కొన్నాళ్ల కితమే స్టార్ట్ అయ్యిన సినిమా నాలుగో షెడ్యూల్ అయితే ఇప్పుడు విజయవంతంగా మేకర్స్ కంప్లీట్ చేశారు. మరి ఇందులో తారక్ సహా సైఫ్ తదితర కీలక నటులు పాల్గొనగా కొరటాల భారీ యాక్షన్ సీక్వెన్స్ లను కూడా తెరకెక్కించినట్టుగా తెలుస్తుంది. ఇక దీనితో పాటుగా ఈ భారీ చిత్రం నెక్స్ట్ షెడ్యూల్ ని అయితే మేకర్స్ జూలై నుంచి స్టార్ట్ చేయనున్నారట. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు యువసుధ ఆర్ట్స్ వారు ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

## బాలయ్య కు సైడ్ ఇచ్చిన బోయపాటి రాపో!




స్టైలిష్ గా కనిపిస్తూనే మాస్ పాత్రల తో అలరించే హీరో రామ్ పోతినేని. ఆయన కు ఉన్న క్రేజ్ వేరు. అభిమానులు ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా ఎప్పటికప్పుడు తన ఆహార్యాన్ని మార్చుకుంటూ.. విభిన్న పాత్రల తో మెప్పిస్తారు. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ గా.. లవర్ బాయ్ గా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ తెచ్చుకున్నాడు. ప్రస్తుతం ఆయన మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీనివాస్ తో సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ ఊర మాస్ డైరెక్టర్ అండ్ ఇస్మార్ట్ హీరో కలిసి చేస్తున్న సినిమా బోయపాటి రాపో అనే వర్కింగ్ టైటిల్ తో షూటింగ్ జరుపుకుంటోంది. ఇటీవలే ఈ సినిమా నుంచి గ్లింప్స్ రిలీజ్ అయింది. ఇక ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజా వినిపిస్తోన్న సమాచారం ప్రకారం ఈ సినిమా టైటిల్ స్కంధ అని ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. త్వరలో ఈ టైటిల్ కి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వచ్చే అవకాశం ఉందట. అక్టోబర్ నెలలో దసరా కానుకగా బోయపాటి రాపో సినిమా ని రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేసారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం... అక్టోబర్ నుంచి సెప్టెంబర్ నెలకి ఈ సినిమా కి ప్రీ పోన్ చేసారట. అక్టోబర్ 20వ తేదీ నుంచి సెప్టెంబర్ 15కి బోయపాటి రాపో సినిమా ని ప్రీపోన్ చేసారు. చెప్పిన డేట్ కన్నా ముందు సినిమాని రిలీజ్ చెయ్యడం గొప్ప విషయమే కానీ ఈ రిలీజ్ డేట్ ముందుకి రావడం వెనక బాలయ్య కారణంలా కనిపిస్తున్నాడు. బాలయ్య-అనీల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కుతున్న మూవీ భగవంత్ కేసరి. ఈ సినిమా ను దసరా కు అక్టోబర్ 21వ తేదీన రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమా లో బాలయ్య పోలీస్ ఆఫీసర్ గా నటించనున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ కి కూడా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. బోయపాటి రాపో సినిమా బాలయ్య సినిమా ఒక రోజు తేడా తోనే థియేటర్స్ లోకి వస్తున్నాయి.

రెండు మాస్ సినిమాలు ఒకరోజు తేడా తో థియేటర్ లో రిలీజ్ చేయడం ఎందుకు అనుకున్నారో.. లేదా బోయపాటి బాలయ్య కోసం రిలీజ్ డేట్ ను ప్రీపోన్ చేశాడో తెలియదు. ఇక బాలయ్య బోయపాటి మధ్య మంచి అనుబంధమే ఉంది. ఈ నేపథ్యం లోనే మార్చి ఉంటారని అంటున్నారు.

## కాంతార 2 కోసం రిషబ్ ఏం చేస్తున్నాడో తెలుసా..!




గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చిన కన్నడ మూవీ కాంతార ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కేజీఎఫ్ సినిమాను చూసిన ప్రేక్షకుల సంఖ్య కంటే కాంతార సినిమా ను చూసిన కన్నడ ప్రేక్షకుల సంఖ్య ఎక్కువ అంటూ కన్నడ మీడియా సంస్థలు కాంతార గురించి కథనాలు రాశాయి. చిన్న బడ్జెట్ సినిమాగా కేవలం కన్నడంలో మాత్రమే రూపొంది అక్కడే మొదట విడుదల అయ్యింది. తక్కువ సమయంలోనే వంద కోట్లకు పైగా వసూళ్లు నమోదు చేయడంతో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తెలుగు మరియు హిందీ ఇంకా ఇతర భాషల్లో డబ్ చేసి విడుదల చేయడం జరిగింది. కన్నడంతో పాటు అన్ని భాషల్లో కూడా కాంతార సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఆ సమయంలోనే కాంతార సినిమా కు మరో పార్ట్ ను చేయబోతున్నట్లుగా హీరోగా నటించి దర్శకత్వం వహించిన రిషబ్ శెట్టి ప్రకటించిన విషయం తెల్సిందే. రిషబ్ శెట్టి ప్రస్తుతం అదే పనిలో ఉన్నాడు. కాంతార సినిమాకు సీక్వెల్ అన్నట్లుగా కాకుండా ప్రీక్వెల్ గా కాంతార 2 రాబోతుంది. అంటే కాంతార లో చూపించిన కథకు ముందు జరిగిన కథ ను చూపించబోతున్నారు. కాంతార సినిమా ను లో బడ్జెట్ లో రూపొందించారు. కానీ కాంతార 2 ను భారీ బడ్జెట్ తో నిర్మించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమా కోసం రిషబ్ శెట్టి గుర్రపు స్వారీ ని నేర్చుకుంటున్నట్లుగా తెలుస్తోంది. సినిమాలో ఉండే కొన్ని సన్నివేశాల కోసం ప్రత్యేకంగా రెడీ అవుతున్నట్లు సమాచారం అందుతోంది. కన్నడ ప్రేక్షకులతో పాటు పాన్ ఇండియా ప్రేక్షకులు కాంతార 2 కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే.

## వర్మ "వ్యూహం" టీజర్ కి డేట్, టైం ఫిక్స్!




సంచలనాల దర్శకుడు రామ్ గోపాల్ వర్మ గత కొంత కాలం నుంచి పలు కాంట్రవర్సియల్ సినిమాలనే చేస్తున్న సంగతి తెలిసిందే. పైగా పొలిటికల్ గా అయితే ఎక్కువగా ఆసక్తి కనబరుస్తూ ఆ తరహా సినిమాలే రామ్ గోపాల్ వర్మ తెరకెక్కిస్తూ ఉండడం విశేషం. మరి అలా లేటెస్ట్ గానే తాను అనౌన్స్ చేసిన మరో చిత్రమే "వ్యూహం" కాగా ఈ చిత్రం కూడా ఏపీ రాజకీయాలకి సంబంధించిన నేపథ్యంలోనే తెరకెక్కించబడింది. ఇక ఈ సినిమాపై వర్మ మార్క్ బజ్ అయితే ఉండగా ఇపుడు లేటెస్ట్ గా ఈ సినిమా టీజర్ కి వర్మ డేట్ అండ్ టైం ని అయితే అనౌన్స్ చేశారు. మరి ఈ సినిమా టీజర్ రేపు జూలై 24 ఉదయం 11 గంటలకి అయితే రిలీజ్ చేస్తున్నట్టుగా తెలిపారు. ఓ పొలిటికల్ బ్యాక్ డ్రాప్ పోస్టర్ తో ఈ అనౌన్సమెంట్ అందించారు. ఇక ఈ చిత్రంలో మెయిన్ లీడ్ గా అయితే అజ్మల్ అమీర్ నటిస్తుండగా దాసరి కిరణ్ కుమార్ నిర్మాణం వహిస్తున్నారు. ఇక ఈ టీజర్ వచ్చాక అయితే వర్మ ఎలాంటి సెన్సేషన్ సెట్ చేస్తారో చూడాలి.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989